టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ నియామకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు. కార్యకర్త తరువాతే నాయకుడు అన్న భావంతో పనిచేస్తూ, పార్టీని కుటుంబంలా చూసుకునే నాయకత్వం ఆయనది. కార్యకర్తలకు అండగా నిలిచిన కృషికి ఈ పదవి తగిన గుర్తింపు.



ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



శుక్రవారం 17.04.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 | సంచిక - 360 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00


# రెండేళ్లలో 5వేల దేవాలయాల నిర్మాణం



- నిర్మాణ పర్యవేక్షణ కోసం రాష్ట్రస్థాయి కమిటీ
- వివిధ ప్రాంతాల అభివృద్ధికి టెంపుల్ టౌన్ డెవలప్‌మెంట్ ప్లాన్
- దేవాదాయ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** శ్రీవాణి నిధులతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మించనున్న 5 వేల దేవాలయాలను వచ్చే 2 ఏళ్లల్లో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ఆలయాల నిర్మాణ పర్యవేక్షణ కోసం రాష్ట్ర స్థాయి కమిటీ వేయాలని సీఎం సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..” శ్రీవాణి నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలు నిర్మించాలని గతంలోనే నిర్ణయించాం. ఈ ఆలయాల నిర్మాణ బాధ్యత జిల్లా యంత్రాంగానికి అప్పగించాలని ఆలోచన చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గంలోనూ 25-30 వరకూ ఆలయాలను నిర్మించే అవకాశం ఉంటుంది. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని ఆలయాల నిర్మాణాన్ని చేపట్టాలి. వారి నుంచి ప్రతిపాదనలు తీసుకుని నిర్మాణం చేపట్టండి. ఆలయాల నిర్మాణానికి సంబంధించి మూడు రకాల డిజైన్లతో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మించాలి. వీటి నిర్మాణానికి సంబంధించి త్వరితగతిన అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ప్రతీ దేవాలయానికీ ప్రహరీ నిర్మాణం చేపట్టాలి. ”అని సీఎం స్పష్టం చేశారు.

**పవిత్రతతో పాటు పారిశుద్ధ్యమూ ముఖ్యం :** “రాష్ట్రంలోని 22 ప్రముఖ దేవాలయాలకు మాస్టర్ ప్లాన్లు రూపొందించాలి. ఇప్పటి వరకు సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, పెనుగంచిప్రోలు, శ్రీకాళహస్తి, కాణిపాకం దేవాలయాలకు మాస్టర్ ప్లాన్లు సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన దేవాలయాలకు కూడా మాస్టర్ ప్లాన్‌లను త్వరితగతిన రూపొందించాలి. ఈ మాస్టర్ ప్లాన్ ల ద్వారా భక్తులకు మెరుగైన సదుపాయాలు, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, నివాస సౌకర్యాలు, పరిశుభ్రత వంటి అంశాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలి. దేవాలయాల్లో పవిత్రతో పాటు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యమివ్వాలి. దేవుణ్ణి దర్శించుకోవడానికి వచ్చే భక్తులు భక్తి భావంతో దర్శనం చేసుకునే వాతావరణం ఉండేలా చేయడంతో పాటు.. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే భక్తులు సంతృప్తితో తిరిగి వెళ్తారు. గతంతో పోల్చుకుంటే రాష్ట్రంలోని దేవాలయాలకు భక్తుల సందర్శన పెద్ద ఎత్తున పెరుగుతోంది. ప్రధాన దేవాలయాల్లో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. 2025-26 సంవత్సరంలో శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయాల్లో 1.20 కోట్లకు పైగా భక్తులు దర్శించుకున్నారు. శ్రీకాళహస్తిలో 83.88 లక్షలు, సింహాచలంలో 65.48 లక్షలు, అన్నవరంలో 57.87 లక్షలు, ద్వారకా తిరుమలకు 55.15 లక్షల మంది భక్తులు సందర్శించారు.

మిగతా 2లో...



స్వీయ జనగణనలో వివరాలను నమోదు చేసుకున్న సీఎం

2 లో

- జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు

## మరిన్ని కథనాలు లోపలి పేజీల్లో

### రోడ్డు ప్రమాద బాధితులకు ‘పీఎం రాహత్’ పథకం వరం




- రూ. 1.50 లక్షల వరకు నగదు రహిత తక్షణ వైద్య సహాయం
- ఆర్థిక భారం లేకుండా చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యం
- రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టి కృషి అవసరం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్

### మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం ఖాయం



- కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ

**ఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) :** పార్లమెంట్‌లో చర్చకు వచ్చిన మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లుపై దేశవ్యాప్తంగా మహిళల్లో భారీ ఉత్కంఠ నెలకొన్నట్లు కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. ఈ బిల్లుపై జరుగుతున్న చర్చలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలు టీవీల ముందు ఆసక్తిగా కూర్చోవడం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

మహిళలకు రాజకీయాల్లో, ముఖ్యంగా నిర్ణయాధికారంలో సముచిత స్థానం కల్పించడం దేశ సమగ్రాభివృద్ధికి కీలకమని ఆయన తెలిపారు. మహిళలు పాలనలో భాగస్వామ్యం అయితే సామాజిక, ఆర్థిక రంగాల్లో సానుకూల మార్పులు వేగంగా చోటుచేసుకుంటాయని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో మహిళలకు ఇచ్చిన రిజర్వేషన్ల ఫలితాలు దేశవ్యాప్తంగా కనిపిస్తున్నాయని, అదే విధంగా శాసనసభలు, పార్లమెంట్ స్థాయిలో కూడా ఈ మార్పు అవసరమని చెప్పారు.

మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేసిన ఆయన, ఇది భారత రాజకీయ చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ బిల్లుతో మహిళల రాజకీయ ప్రతినిధిత్వం గణనీయంగా పెరిగి, ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనపెట్టి బిల్లుకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారతకు దోహదపడే ఈ చట్టానికి సమిష్టి సహకారం అవసరమని, దేశ ప్రయోజనాల దృష్ట్యా అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని సూచించారు.

## ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్ల పెంపుకు ఇంటింటికీ ప్రచారం



- పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను ఎస్ఎంసీలకు అప్పగించండి
- అన్ని ప్రభుత్వ పాఠశాలలను 3స్టార్‌కు చేర్చేలా చర్యలు చేపట్టండి
- ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాల పెంపుదలకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టాలి
- ప్రభుత్వ కాలేజీల్లో అత్యుత్తమ మార్కులపై ప్రచారం కల్పించండి
- పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

2 లో..

## లోక్‌సభ సీట్ల పెంపు... ఏపీకి 38, తెలంగాణకు 26



**ఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) :** లోక్‌సభలో మహిళల రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ అంశంపై తీవ్ర చర్చ జరుగుతున్న వేళ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే ప్రచారం తప్పని, డీలిమిటేషన్ వల్ల ఆ రాష్ట్రాలకు తగిన రీతిలో సీట్లు పెరుగుతాయని వివరించారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయమూ జరగదని అమిత్ షా స్పష్టం చేశారులోక్‌సభలో మహిళల రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ అంశంపై

మిగతా 2లో...

## మహిళా రిజర్వేషన్ బిల్లుతో దేశానికి కొత్త దిశ, దశ

- మహిళల రాజకీయ సాధికారతతోనే దేశాభివృది
- మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజకీయ దురుద్దేశం లేదు
- డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికీ అన్యాయం కాదు
- లోక్‌సభలో జరిగిన చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ(జర్నలిస్ట్ ఫైల్) :** మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లుతో దేశ రాజకీయాల్లో కొత్త దశ ప్రారంభమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు . మహిళా రిజర్వేషన్లను అమలు చేయడంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ వల్ల దేశంలోని ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం, నియోజకవర్గాల పునర్విభజన, సంఖ్య పెంపు లక్ష్యంగా కేంద్రం ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులపై లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు.

దేశ పార్లమెంట్ చరిత్రలో ఈ రోజు చిరస్మరణీయమని పేర్కొన్న మోదీ, మహిళా రిజర్వేషన్ బిల్లు దేశానికి కొత్త దిశ, దశను చూపుతుందని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధనలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని,

మిగతా 2లో...

## జీఎస్డీపీ లక్ష్యాలపై సూక్ష్మస్థాయి ప్రణాళికలు

- ఉత్పాదకత పెంచటంపై అన్ని శాఖలూ దృష్టి
- సాస్కీ, పూర్వోదయ పథకాల ద్వారా అభివృద్ధి ప్రాజెక్టులు
- ఆర్థిక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు వీలుగా మైక్రో, మాక్రో స్థాయిలో ప్రణాళికలు అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా పూర్తి స్థాయి ఉత్పాదకతను చేరుకోవాలని ఆర్థికశాఖకు సూచించారు. 15 శాతం మేర వృద్ధి రేటు లక్ష్యాన్ని చేరుకునేలా క్షేత్రస్థాయి వరకూ ఈ ప్రణాళికల్ని సమర్ధంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్థిక శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నీరు, విద్యుత్ లాంటి వనరుల్ని వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైనంత మేరకు అందిస్తున్నామని.. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉత్పాదకత పెంపు దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఉన్నా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని.. అలాగే గత పాలకుల నిర్ణయాల కారణంగా తలెత్తిన రూ. 4600 కోట్ల విద్యుత్ భారాన్ని కూడా కూటమి ప్రభుత్వమే భరిస్తోందని అన్నారు.

మిగతా 2లో...

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు



- సీనియర్ ఇంటర్ లో 950 కు పైగా మార్కులు సాధించిన 43 మంది విద్యార్థులు
- విద్యార్థులకు మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అభినందనలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. సీనియర్ ఇంటర్ , జూనియర్ ఇంటర్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ లో 43 మంది విద్యార్థులు 950 కు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి విద్యార్థులను అభినందించారు. 989 మార్కులు సాధించిన చిత్తూరు జిల్లా పలమనేరు ఎస్సి హాస్టల్ సెకండ్ ఇయర్ విద్యార్థిని కే. వైష్ణవిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. విద్యార్థులు, సిబ్బందికి అభినందనలు. కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమ వసతి గృహాలు, అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం.

మిగతా 2లో...

## మోదీ పట్టుదల ఫలితం... మహిళల 30 ఏళ్ల కల సాకారం



- పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశంపై ఏపీ బీజేపీ అధ్యక్షులు మాధవ్ హర్షం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** పార్లమెంటులో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-మహిళా రిజర్వేషన్ మరియు డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెట్టడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పీవీయన్ మాధవ్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1996 నుంచి దాదాపు 30 ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ అంశం దేశ రాజకీయాల్లో చర్చకు వస్తూనే ఉందని పేర్కొన్నారు. అనేక ప్రభుత్వాలు వచ్చినప్పటికీ ఈ బిల్లు అమలు దిశగా సరైన నిర్ణయం తీసుకోవడం ఆలస్యమైందని తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం “నారీ శక్తి అధినియం” ద్వారా మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు చారిత్రాత్మకంగా ముందడుగు వేసిందని ఆయన ప్రశంసించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా దేశంలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేసే దిశగా ఇది కీలక నిర్ణయమని అన్నారు.

2029 సార్వత్రిక ఎన్నికల నాటికి లోకసభ మరియు రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు కల్పించేందుకు, డీ లిమిటేషన్ ప్రక్రియ వేగవంతం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ సవరణలను ప్రవేశపెట్టిందన్నారు. 2011 జనాభా గణాంకాల ఆధారంగా,

మిగతా 2లో...

## 23న రాష్ట్ర పండుగగా భగీరథ జయంతి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



8లో

# రెండేళ్లలో 5 వేల దేవాలయాల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖపైనే ఉంది. భక్తులకు తాగు నీటి సౌకర్యం మొదలుకుని అన్నదానం వరకు అన్ని రకాల సేవలను అందించాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**తిరుమల తరహాలో అన్న ప్రసాద వితరణ చేపట్టాలి :** "రాష్ట్రంలోని 111 దేవాలయాల్లో అన్న ప్రసాదాన్ని అందిస్తుంటే... 65 దేవాలయాల్లో నిత్యాన్నదానం అందిస్తున్నాం. తిరుమల తరహాలోనే ఇతర దేవాలయాల్లోనూ అన్న ప్రసాదం అందించాలి. ప్రస్తుతం రాష్ట్రంలోని దేవాలయాల్లో రోజుకు సుమారు 80 వేల మంది భక్తులకు అన్న ప్రసాదం అందుతోంది. దీని కోసం ఏడాదికి రూ. 157.85 కోట్లు వ్యయం అవుతోంది. ఆయా దేవాలయాల్లో పాకశాలల్లో పని చేసే వారికి శిక్షణ ఇప్పించాలి. దేవాలయాల అభివృద్ధికి కామన్ గుడ్ ఫండ్ ద్వారా జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. నిర్దిష్టమైన గడువులోకా సీజీఎఫ్ నిధులతో చేపట్టే దేవాలయాల నిర్మాణాలను పూర్తి చేయాలి. అన్ని ప్రధాన ఆలయాల్లో వాట్సాప్ ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. అన్ని రకాల సేవలను ఆన్ లైన్లో అందుబాటులో ఉంచాలి. అన్ని ఆలయాలకూ ప్రత్యేక వెబ్‌సైట్లు రూపొందించాలి. సమగ్ర వివరాలతో డ్యాష్‌బోర్డ్ కూడా అందుబాటులోకి తీసుకురావాలి. ఆగమ సలహా మండలి, ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్, స్టాండింగ్ కౌన్సిల్ నియామకాన్ని త్వరితగతిన చేపట్టండి. ఇంకా పెండింగులో ఉన్న దేవాలయాల పాలక మండళ్లను వెంటనే నియమించాలి."అని సీఎం సూచించారు.

**దేవాలయాల సమీప ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి :** "ఆధ్యాత్మిక టూరిజం ప్రమోట్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అన్ని దేవాలయాల వద్ద వసతి సౌకర్యాలు మెరుగవ్వాలి. ప్రముఖ దేవాలయాలు ఉన్న ప్రాంతాలన్నీ అభివృద్ధి జరిగేలా చూడాలి. దీని కోసం టెంపుల్ టౌన్ డెవలప్‌మెంట్ ప్లాన్ సిద్ధం చేయాలి. భక్తుల రద్దీ నియంత్రణ విషయంలో టీటీడీ అనుసరిస్తున్న విధానాన్ని అధ్యయనం చేయండి. కేవలం భద్రత ఆధారంగా కాకుండా సంప్రదాయం ప్రకారం దేవాలయాల్లో నిబంధనలు ఉండాలి. దేవాదాయ భూముల రక్షణకు బ్లాక్ చైన్ టెక్నాలజీని వినియోగించాలి. దేవాదాయ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి. ఈవోలు బదిలీపై వెళ్లే సమయంలో కొత్తగా వచ్చే అధికారులకు ముఖ్యమైన వివరాలను అందించి వెళ్లాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్వీయ జనగణనలో వివరాలను నమోదు చేసుకున్న సీఎం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో ఇవాల్టి నుంచి ప్రారంభమైన స్వీయ జనగణన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకున్నారు. హౌస్ లిస్టింగ్- హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో భాగంగా ఆన్ లైన్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ ఇవాళ ప్రారంభమైంది. ంవ.ఎవఅంబం.ౌరశీజ.అఅ వెబ్ సైట్ ద్వారా ముఖ్యమంత్రి వివరాలను నమోదు చేశారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను ఏపీ జనగణన డైరెక్టర్ జె.నివాస్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 30 తేదీ వరకూ ప్రజలు స్వయంగా ఆన్ లైన్ లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని ముఖ్యమంత్రికి తెలిపారు. మే 1 తేదీ నుంచి 30 తేదీ వరకూ ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియను చేపడతారని తెలియచేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పౌరులందరికీ సమానంగా సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్ గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికల్ని రూపొందించటం అవసరమని ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ఏపీలో జనగణన కార్యక్రమం జరుగుతోందని ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరుగనుందని మొదటి దశలో ఇవాల్టి నుంచే ఇండ్ల గణన ప్రారంభమైందన్నారు. వచ్చే ఏడాది నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో జనాభా లెక్కల సేకరణ మొదలవుతుందన్నారు. ప్రస్తుతం ప్రారంభమైన ఇండ్ల గణన( హౌస్ లిస్టింగ్- హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో ప్రజలు స్వయంగా ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సరైన వివరాలను నమోదు చేయటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని ప్రజలను కోరారు. మొత్తం ఈ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుతో దేశానికి కొత్త దిశ, దశ

(మొదటి పేజీ తరువాయి)

మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు మహిళల స్వావలంబన కూడా సమానంగా అవసరమని వివరించారు.

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడం కానుక కాదని, అది వారి హక్కు అని స్పష్టం చేశారు. రాజకీయాల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తే తమ సామర్థ్యాన్ని చాటుకుంటారని, అనుభవం, ప్రతిభ ఉన్న మహిళలు దేశంలో పుష్కలంగా ఉన్నారని పేర్కొన్నారు.

మహిళా రిజర్వేషన్ కోసం గత 30 సంవత్సరాలుగా ప్రయత్నాలు జరిగినప్పటికీ సాకారం కాలేదని, ఇప్పుడు ఆ దిశగా ముందడుగు పడిందన్నారు. ఈ బిల్లును వ్యతిరేకించే వారు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మహిళా బిల్లుకు మద్దతు ఇచ్చే పార్టీలకే ప్రజల్లో ఆదరణ ఉంటుందని వ్యాఖ్యానించారు.

డీలిమిటేషన్‌పై వస్తున్న అనుమానాలను ఖండిస్తూ, ఉత్తరాది–దక్షిణాది అనే భేదభావం తమకు లేదన్నారు. చిన్న, పెద్ద రాష్ట్రాల మధ్య ఎలాంటి వివక్ష ఉండదని, అన్ని ప్రాంతాలకు సమాన న్యాయం జరుగుతుందని తెలిపారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన క్రెడిట్ తనకు అవసరం లేదని, విపక్షాలే తీసుకోవచ్చని మోదీ వ్యాఖ్యానించారు. అన్ని పార్టీలు కలిసి ఈ చారిత్రక బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని పిలుపునిచ్చారు. మహిళల రాజకీయ సాధికారతకు ఇది కీలక మలుపు అవుతుందని, దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరుస్తుందని తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి)

రూ. 143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేసాం. ఆర్వో ప్లాంట్ల ద్వారా విద్యార్థులకు సురక్షితమైన నీరు అందిస్తున్నాం. విద్యార్థుల రక్షణ, భద్రత కోసం అన్ని హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం, దురదృష్టవశాత్తు అనారోగ్యానికి గురైన విద్యార్థులకు ప్రత్యేక చొరవతో వైద్యం అందిస్తున్నాం. పేద పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్న సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పంతో నీట్, ఐఐటీ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 10కి పెంచాం. పేద పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఎంత ఖర్చు అయినా మా ప్రభుత్వం భరిస్తుంది. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్ల పెంపుకు ఇంటింటికీ ప్రచారం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను స్కూలు మేనేజ్ మెంట్ కమిటీ (ఎస్ఎంసీ)లకు అప్పగించి త్వరిగతిన పూర్తిచేయాలని రాష్ట్రవిద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 3స్టార్ మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యిమందికి పైబడి విద్యార్థులున్న పాఠశాలలు 60 ఉన్నాయి. ఆ స్కూళ్లలో 5స్టార్ సదుపాయాల కల్పనపై దృష్టిసారించండి. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు ప్రాథమికోన్నత పాఠశాలలో సీట్ల కోసం పోటీ ఉంది. ఇది మంచి పరిణామం. లీక్ ప్రూఫ్ బిల్డింగ్స్, తాగునీరు, టాయ్ లెట్లు, పెయింట్స్, బల్లల ఏర్పాటు వంటి పనులను ఎస్ఎంసీలకు అప్పగించండి. మోడల్ ప్రైమరీ స్కూళ్లలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ. 143.27 కోట్లు అవసరం. ఈ పనులను మాత్రం రాష్ట్ర పాఠశాల మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా చేపట్టండి. ఈ ఏడాది మోడల్ ప్రైమరీ స్కూళ్లలో కనీస మౌలిక సదుపాయాలకు రూ. 571.11 కోట్లు అవసరమవుతాయని నివేదించారు. వివిధ విభాగాల ద్వారా నిధులను సేకరించి సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తిచేయండి. ఏజన్సీ, మారుమూల ప్రాంతాల్లో సొంత భవనాలు లేని పాఠశాలలను గుర్తించి వెంటనే పనులు చేపట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశించారు.

ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లపై అధికారులు దృష్టిసారించాల్సిందిగా మంత్రి లోకేష్ అధికారులకు సూచించారు. ఎన్ రోల్ మెంట్ పెంపుదలకు డోర్ టు డోర్ కాంపెయిన్ నిర్వహించండి. శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను కూడా ఇందులో భాగస్వాములను చేస్తాం. ఈసారి 10శాతం అడ్మిషన్ల పెంపుదల లక్ష్యంగా పనిచేయండి. పాఠశాలల్లో డ్రాపవుట్స్ ను జీరో స్థాయికి చేర్చాలి. బడిఈడు గల పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో స్కూలు బయట ఉండకూడదు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంపుదలకు కృషిచేయండి. స్కూళ్లలో జెండర్ సెన్సిటివిటీకి సంబంధించి మహిళలను కించపర్చే పదాలు ఎక్కడా ఉపయోగించకుండా విద్యార్థులకు అవగాహన కల్పించాలి. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి సంబంధించి శాప్ అధికారులతో సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో విస్తృత చర్యలు చేపట్టాలి. ఆసక్తిగల విద్యార్థులను గుర్తించి బ్యాడ్మింటన్, ఆర్చరీ, ఖోఖో వంటి ఆటల్లో ప్రోత్సహించాలి. కళాశాల స్థాయిలో లీగ్స్ నిర్వహించే అంశాన్ని పరిశీలించండి. రాష్ట్రంలో కొత్తగా ప్రైవేటు జూనియర్ కళాశాలలకు అనుమతులకు సంబంధించి మార్గదర్శకాలపై సమీక్షించారు. ఇంటర్మీడియట్ లో పలువురు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రైవేటుకు ధీటుగా ఉత్తమ మార్కులు సాధించడంపై మంత్రి లోకేష్ హర్షం వ్యక్తంచేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను గుర్తించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశించారు. అటువంటి వారిని షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో సత్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ రంజిత్ బాషా, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా, పాఠశాల మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబునాయుడు పర్యటనను
# విజయవంతం చేయండి



**నిడదవోలు(జర్నలిస్ట్ ఫైల్)** :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 18వ తేదీన నిడదవోలు నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావులతో కలిసి హెలిప్యాడ్, సభాస్థలి, ప్రజావేదిక ప్రాంతాలను మంత్రి దుర్గేష్ సందర్శించారు.

అంతకుముందు నిడదవోలు పట్టణంలోని రోటరీ క్లబ్ ఆడిటోరియంలో జనసేన, బీజేపీ నాయకులతో మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి నిడదవోలుకు వస్తున్న ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలకాలని దిశానిర్దేశం చేశారు. ఎంపీ పురందేశ్వరి పార్లమెంట్ లో కీలక సమావేశాల్లో పాల్గొనడం వల్ల 18న రాలేకపోతున్నారని, అయితే 21–23 తేదీల్లో ఒక రోజు నియోజకవర్గ పర్యటనకు వస్తారని మంత్రి దుర్గేష్‌నేతలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం పర్యటనలో నియోజకవర్గంలోని దీర్ఘకాలిక సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రధానంగా తాడేపల్లిగూడెం – నిడదవోలును కలిపే మాధవరం–కంసాలిపాలెం వంతెన నిర్మాణానికి విజ్ఞప్తి చేయడంతో పాటు హేవలాక్ బ్రిడ్జిని 'టూ–వే బ్రిడ్జి'గా మార్చే ప్రతిపాదనను సీఎం కి తెలుపుతానన్నారు. నిడదవోలులోని 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా రూపాంతరం చెందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతానన్నారు. వీటి సాధన కోసం ఇప్పటికే పలువురు మంత్రులతో చర్చించామని, ప్రత్యక్షంగా సీఎంకు ఈ వివరాలు తెలిపి నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

**సీఎం పర్యటన వివరాలు :** ఏప్రిల్ 18న ఉదయం 11:15 గం.లకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిడదవోలు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారని అనంతరం ప్రజావేదికలో ప్రజలతో చర్చిస్తారన్నారు. ఆ తర్వాత స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర లో భాగంగా మాలకోడు చెరువు సుందరీకరణ పనులు, ఫ్లూ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ చేస్తారని పేర్కొన్నారు. మాలకోడు చెరువు వద్ద స్థానికులతో కలిసి 'కేండిడ్ వాక్'లో పాల్గొంటారని వివరించారు. మధ్యాహ్నం భోజనం అనంతరం

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారి నిడదవోలుకు ముఖ్యమంత్రి వస్తుండటంతో ఘన స్వాగతం పలుకుదామని నేతలకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఈ పర్యటన అత్యంత కీలకమని, నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రి పర్యటనను దిగ్విజయం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ కోరారు.

## ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం!



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను విశ్వ హిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్,ప్రముఖ పారిశ్రామికవేత్త ఆర్ఎస్ఎస్ కార్యకర్త దొరస్వామి, ఆంధ్రప్రదేశ్ విశ్వ హిందూ పరిషత్ కోశాధ్యక్షులు వలిపర్తి దుర్గా ప్రసాద్ రాజు, ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకాల త్రినాథ్, ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భం గా రాష్ట్రంలో గోసంరక్షణకు గోశాలల నిర్మాణ ఆవశ్యకత, దేవాదాయ భూముల పరిరక్షణ, పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో డ్రగ్స్ పై ఎటువంటి కఠిన చర్యలు తీసుకుంటున్నారో అదేవిధంగా అక్రమ గో రవాణా, గోవధపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తిచేశారు. పంచాలయ వ్యవస్థగా దేవాలయాలను తీర్చిదిద్దాలి. ధార్మిక ప్రచారం, సామాజిక సేవా కార్యక్రమాలు దేవాలయాల ద్వారా నిర్వహించాలి. ధార్మికతకు భంగం కలగని విధంగా దేవాలయ భూములపై ఆదాయం పెంచే మార్గాలు పరిశీలించాలి. దేవాలయ భూములను దీర్ఘకాలిక లీజుకు ఇచ్చే విధానాన్ని సవరించాలి. అన్యాక్రాంతమైన దేవాలయ భూములను వెంటనే స్వాధీనం చేసుకుని పరిరక్షించాలి. రాజకీయాలకు అతీతంగా పూర్తిస్థాయి ధార్మిక పరిషత్తును హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, ధార్మిక పెద్దలతో ఏర్పాటు చేయాలి. హిందూ సమాజాన్ని జాగృతం చేసి భక్తిభావాన్ని పెంపొందించేందుకు విశ్వహిందూ పరిషత్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని వారు పేర్కొన్నారు.

# జీఎస్డీపీ లక్ష్యాలపై సూక్ష్మస్థాయి ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ఆదాయార్జన శాఖలు రెవెన్యూ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అమరావతి, పోలవరం సహా రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు పూర్తి అయితే సంపద సృష్టికి అవకాశాలు ఏర్పడతాయని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాధాన్యతా ప్రాజెక్టులకు ఎలాంటి నిధుల కొరతా లేదని కేంద్ర సహకారంతో వాటిని పూర్తి చేసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పూర్వోదయ, సాస్కి లాంటి వివిధ కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి ప్రాజెక్టులు వేగవంతం కావాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సంక్షేమ క్యాలెండర్ కు అనుగుణంగానే పథకాలను అమలు చేస్తామని సీఎం అన్నారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నిధులపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను గత పాలకులు నిర్దయగా మూసివేశారని.. ఎన్ని ఇబ్బందులు ఉన్నా అన్నార్తుల కడుపు నింపేలా రాష్ట్రవ్యాప్తంగా 269 క్యాంటీన్లలో భోజనం పెడుతున్నామని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలలో సామర్థ్యంతో పాటు సులభతరమైన విధానాల ద్వారా పెట్టుబడులు, ఆదాయాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మోదీ పట్టుదల ఫలితం... మహిళల 30 ఏళ్ల కల సాకారం

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ/ఎస్టీలకు వర్తించే 33% రిజర్వేషన్లతో , మొత్తం 850 లోకసభ స్థానాల వరకు పెంపుతో ఈ కోటా అమలు కానుందని తెలిపారు.

ఈ బిల్లు ద్వారా లోకసభతో పాటు రాష్ట్ర శాసనసభల్లో కూడా మహిళలకు సరైన ప్రాతినిధ్యం లభించే అవకాశం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాకుండా సామాజిక న్యాయం సాధనలో ఒక పెద్ద మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

మహిళల భాగస్వామ్యం పెరిగితే దేశ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని, గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మహిళల నాయకత్వం మరింత బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఏది ఏమైనప్పటికీ, ఈ నిర్ణయం భారత ప్రజాస్వామ్య చరిత్రలో మహిళల సాధికారతకు కొత్త అధ్యాయం ప్రారంభించిందని మాధవ్ పేర్కొన్నారు.

# లోక్‌సభ సీట్ల పెంపు... ఏపీకి 38, తెలంగాణకు 26




(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర చర్చ జరుగుతున్న వేళ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే ప్రచారం తప్పని, డీలిమిటేషన్ వల్ల ఆ రాష్ట్రాలకు తగిన రీతిలో సీట్లు పెరుగుతాయని వివరించారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయమూ జరగదని అమిత్ షా స్పష్టం చేశారు

డీలిమిటేషన్ తర్వాత ఏపీలో ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయని అమిత్ షా వెల్లడించారు. అలాగే తెలంగాణలో లోక్‌సభ సీట్లు 17 నుంచి 26కి పెరుగుతాయన్నారు. ఇక, తమిళనాడులో 39 నుంచి 59కి, కర్ణాటకలో 28 నుంచి 42కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయన్నారు. మొత్తంగా 50 శాతం సీట్లు పెరుగుతాయన్నారు.

దక్షిణాది జనాభా శాతం కంటే సీట్లు ఎక్కువగా పెరుగుతాయని అమిత్ షా చెప్పారు. విపక్షాలు అబద్ధాలు చెబుతూ ప్రజలను అనవసరంగా ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. అన్ని ప్రాంతాలకూ సమాన న్యాయం జరుగుతుందని తేల్చి చెప్పారు. ప్రస్తుతం 543 ఉన్న లోక్‌సభ సీట్లను డీలిమిటేషన్ తర్వాత దాదాపు 50% పెంచి 850 వరకు తీసుకెళ్లే ప్రణాళిక ఉందని కేంద్రం తెలిపింది.

# రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం రాహత్' పథకం వరం




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా సమయానికి చికిత్స అందిస్తే గాయపడిన వారి ప్రాణాలను రక్షించడం సాధ్యమవుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య సేవలు త్వరితగతిన అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్ పథకం ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆడిటోరియంలో హాల్‌లో పీఎం రాహత్ (ప్రధాన మంత్రి రోడ్ యాక్సిడెంట్ హాస్పిటలైజేషన్ అండ్ అష్యూర్డ్ ట్రీట్మెంట్ స్కీమ్) పై రాష్ట్ర స్థాయి భాగస్వాముల సంప్రదింపుల సమావేశానికి గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందుకు పీఎం రాహత్ పథకం క్యాష్‌లెస్ సేవలు 1 లక్ష 50 వేల వం–కు అందిస్తుందని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆసుపత్రులు, అంబులెన్స్ సేవలు, పోలీసులు మరియు ఇతర సంబంధిత శాఖలు పరస్పర సహకారంతో పనిచేస్తేనే బాధితులకు తక్షణ సహాయం అందుతుందని అన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక భారం లేకుండా చికిత్స అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని, ప్రతి ఆసుపత్రి దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని మంత్రి సూచించారు. ప్రజల్లో కూడా ఈ పథకం పై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల పరిస్థితిపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబానికి ఆదారమైన వ్యక్తి ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం ఆర్థికంగా దెబ్బతినడమే కాకుండా పిల్లల భవిష్యత్తు కూడా ప్రభావితమవుతుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రోడ్లపై ఉన్న బ్లాక్ స్పాట్స్, డివైడర్ల మధ్య అకస్మాత్తుగా వాహనాలు రావడం వంటి అంశాలను గుర్తించామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు 'గోల్డెన్ అవర్' విధానాన్ని 108 అంబులెన్స్ సేవల ద్వారా సమర్థవంతంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రమాదం జరిగిన మొదటి గంటలో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు. ఈ విధానం విజయశాతం గతంతో పోలిస్తే గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. ప్రమాద బాధితులకు తక్షణ నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు 'పీఎం రాహత్' పథకం అమలులో ఉందని తెలిపారు. ఈ పథకం ద్వారా బాధితులకు ఎటువంటి ముందస్తు చెల్లింపులు లేకుండా చికిత్స అందుతున్నట్లు చెప్పారు. గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు 'స్టెమీ' కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా వేలాది మంది ప్రాణాలు రక్షించగలిగామని తెలిపారు.

రాష్ట్రంలో అత్యాధునిక వైద్య సదుపాయాల అభివృద్ధి దిశగా 14 క్రిటికల్ కేర్ బ్లాకులను నిర్మించగా, మరిన్ని బ్లాకుల నిర్మాణానికి చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రమాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం, ప్రతి ఒక్కరి ప్రాణాన్ని కాపాడడం మనందరి సామూహిక బాధ్యత అని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ సూచించారు.

వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సౌరభ్ గౌర్ మాట్లాడుతూ... 2025లో రాష్ట్రంలో సుమారు 18,380 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో ఎక్కువగా నేషనల్, స్టేట్ హైవేలు మరియు ప్రధాన రోడ్లపైనే జరిగాయని పేర్కొన్నారు. ప్రమాదాలకు అతివేగం (79%) ప్రధాన కారణమని, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, మొబైల్ వినియోగం కూడా కారణాలని వివరించారు. సాయంత్రం 6 నుంచి 9 గంటల మధ్య ప్రమాదాలు అధికంగా నమోదవుతున్నాయని చెప్పారు.

'పీఎం రాహత్' పథకం ద్వారా బాధితులకు రూ. 1.50 లక్షల వరకు ముందస్తు చెల్లింపులు లేకుండా చికిత్స అందుతున్నదని, 'గోల్డెన్ అవర్'లో అత్యవసర వైద్యం అందించేందుకు ప్రభుత్వ–ప్రైవేట్ ఆసుపత్రులను అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. ప్రతి 100 కిలోమీటర్లకు ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేసి వైద్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ... జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే సుమారు 130 బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, అందులో 27 కీలక ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వచ్చే ఏడాదిలో ప్రమాదాలను 50% తగ్గించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. 'పీఎం రాహత్' పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, బాధితులకు తక్షణ చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

సామాజిక బాధ్యతగా ప్రమాద బాధితులను ఆసుపత్రులకు తరలించే 'గుడ్ సమారిటన్స్'ను ప్రోత్సహిస్తున్నామని, ప్రతి నెల రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ శాఖల మధ్య సమన్వయం పెంచుతున్నామని వెల్లడించారు. రోడ్డు భద్రతలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ ఎన్. సూర్యచంద్రరావు, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్. వెంకటేశ్వరరావు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. రఘునందన్ రావు, వివిధ ఆసుపత్రుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు : ఎంపీ పురందేశ్వరి



**ఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్)** : లోక్‌సభలో ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పునర్విభజన, 131వ రాజ్యాంగ సవరణ బిల్లులపై జరిగిన చర్చలో రాజమహేంద్రవరం బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడారు. ఈ చారిత్రక బిల్లులకు పూర్తి మద్దతు ప్రకటించిన ఆమె, మహిళా రిజర్వేషన్ల అమలులో గత ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు.

**ఎన్టీఆర్ వారసత్వాన్ని స్మరిస్తూ..** : ప్రసంగం ప్రారంభంలో ఆమె తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (చీ=) మహిళా సాధికారత కోసం చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే ఆస్తిలో కుమార్తెలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు, మహిళా విశ్వవిద్యాలయం, మహిళా పోలీస్ స్టేషన్ల ఏర్పాటు వంటి విప్లవాత్మక నిర్ణయాలను ఆయన తీసుకున్నారని సభకు వివరించారు.

**దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలపై స్పష్టత** : నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లను కోల్పోతాయన్న ఆందోళనలపై ఆమె స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రణాళిక ప్రకారం, లోక్‌సభ స్థానాల సంఖ్యను 50 శాతం పెంచడం వల్ల ఏ రాష్ట్రానికి ఉన్న ప్రస్తుత సీట్లు తగ్గవని భరోసా ఇచ్చారు.

2011 జనాభా లెక్కల ప్రకారం సీట్ల పెంపు ఉండటం వల్ల రాజకీయ సమతుల్యత దెబ్బతినదని, దక్షిణాది రాష్ట్రాల గొంతు పార్లమెంట్‌లో బలంగానే ఉంటుందని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం గతంలో తీవ్ర జాప్యం చేసిందని పురందేశ్వరి విమర్శించారు.

1996 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లును 2010లో రాజ్యసభ ఆమోదించినా, లోక్‌సభలో ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్‌కు మనసు రాలేదని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ప్రధాని మోదీ ఈ బిల్లును యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుంటే, విపక్షాలు అనవసరపు రాజకీయ కారణాలతో అడ్డుకోవాలని చూడటం సరికాదన్నారు.

**మహిళా సాధికారతకు నిదర్శనం** : మహిళా రిజర్వేషన్ల అమలు వల్ల దేశాభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములుగా మాత్రమే కాకుండా, నిర్ణేతలుగా (నవషిఅంఅశీఅ మీుిఎవతీం) మారతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఈ బిల్లు మహిళలకు రాజకీయ న్యాయం చేకూరుస్తుందని పేర్కొన్నారు. పునర్విభజన ప్రక్రియలో ప్రతి రాష్ట్రం గొంతు వినబడుతుందని, పబ్లిక్ హియరింగ్స్ ద్వారా ప్రజల అభిప్రాయాలను తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ చారిత్రక ఘట్టంలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని చెబుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు.

# మంత్రాలయం రోడ్డు ప్రమాదంపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి



మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చిలకలడోన సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దైవ దర్శనానికి వెళ్తున్న భక్తులు ప్రమాదానికి గురై మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవాలన్న ఆశతో బయలుదేరిన ఆ భక్తుల ప్రయాణం ఇలా అర్ధాంతరంగా ముగిసిపోవడం గుండెలను పిండేస్తోందన్నారు. స్వామి సన్నిధికి చేరకముందే అనంత లోకాలకు వెళ్లడం, ఆ కుటుంబాల్లో నింపిన శోకం వర్ణనాతీతమన్నారు. భక్తితో సాగిన వారి జీవితాల్లో ఈ ప్రమాదం తీరని చీకట్లను నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ దేవుడు వారి కుటుంబాలకు ఈ కష్టాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని సంబంధిత అధికారులను మరియు జిల్లా యంత్రాంగాన్ని మంత్రి దుర్గేష్ ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# ఓబిసీలకు చట్టసభలలో రిజర్వేషన్ లు కోరుతూ అఖిలపక్ష సమావేశం



**ఉమ్మడిగుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్)**: దేశవ్యాప్తంగా 60 శాతం జనాభా ఉన్న ఓబిసీలకు చట్టసభలలో కేవలం 20 శాతం లోపే ప్రాతినిధ్యం ఉంటున్న నేపథ్యంలో ఓబిసీలకు చట్టసభలలో రిజర్వేషన్ లు కోరుతూ ఈనెల 19 వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు విజయవాడలోని యం. బి. భవన్ లో అఖిలపక్ష సమావేశం ను నిర్వహిస్తున్నట్లు బిపి మండల్ ట్రస్ట్ చైర్మన్ డా॥ ఆలా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 16వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో నిర్వహించిన మీడియా సమావేశంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తోపాటు బిపి మండల్ సేన ప్రధాన కార్యదర్శి దాసరి తిరుపతిరావు, అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షులు ఆలా అనంత రామయ్య యాదవ్, బిసి మహాసభ రాష్ట్ర కార్యదర్శి దండు వెంకటేశ్వరరావు, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఓర్సు ప్రేమ రాజు బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు పాల్గొన్నారు. డా॥ ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ గత 80 సంవత్సరాలుగా ప్రధాన రాజకీయ పార్టీలు బిసి లకు చట్టసభలలో రిజర్వేషన్ కల్పించడానికి కృషి చేయలేదని అన్నారు. బిసీల పార్టీలుగా ప్రకటించుకున్న రాజకీయ పక్షాలు సహితం ఆచరణలో బిసీల హక్కులను పూర్తిగా విస్మరించారని వివరించారు. విద్య, ఉద్యోగ రంగాలలో నేడు అమలవుతున్న 27 శాతం రిజర్వేషన్ లను దేశవ్యాప్తంగా చట్టసభలలో కూడా 27 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబిసి రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ గారి మనువడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, విశిష్ట అతిథిగా ఓబిసి రిజర్వేషన్ అమలుకు విశిష్ట కృషి చేసిన రాష్ట్రీయ జనతా దళ్ అధికార ప్రతినిధి కుమారి ప్రియాంక భారతి లతో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, వైకాపా నుండి మాజీ మంత్రివర్యులు జోగి రమేష్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోన బోయిన శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి లతోపాటు తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీల రాష్ట్ర నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా చట్టసభల్లో ఓబిసి రిజర్వేషన్ల అవశ్యకత పై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీల అభివృద్ధిని కాంక్షించే పౌర సంస్థలు, ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# నర్సింగ్ కాలేజీలకు కట్టడి: ఇక గవర్నమెంట్ నోటిఫికేషన్‌కే అనుమతి

- **ప్రభుత్వ ప్రకటనలకు అనుగుణంగా వచ్చే దరఖాస్తులు మాత్రమే పరిగణన**
- **స్వచ్ఛందంగా చేసే ప్రతిపాదనలు పరిశీలించబడవన్న మంత్రి సత్యకుమార్ యాదవ్**
- **రాష్ట్రంలో నర్సుల డిమాండ్-సప్లై ఆధారంగా నిర్ణయం**
- **మారుతున్న డిమాండ్ల మేరకు నర్సులకు శిక్షణ ఇవ్వాలన్న మంత్రి**
- **నర్సింగ్ విద్యా సంస్థల ఫీజు సవరణపై కమిటీ ఏర్పాటు**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)**: రాష్ట్రంలో ఇబ్బడిముబ్బడిగా నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు నేపథ్యంలో ప్రతి సంవత్సరం వేలాది నర్సింగ్ సీట్లు మిగిలిపోతున్నందున పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి రాష్ట్ర అవసరాల దృష్ట్యా నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం ఇచ్చే ప్రకటనల మేరకు వచ్చే ప్రతిపాదనల్ని మాత్రమే పరిశీలిస్తామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గురువారంనాడు వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో నర్సింగ్ విద్యకు సంబంధించిన పలు అంశాల సమీక్షా సమావేశంలో విస్తృత చర్చ అనంతరం మంత్రి ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేశారు.

**నిర్ణయ నేపథ్యం** : రాష్ట్రంలో ఇప్పటికే 691 నర్సింగ్ విద్యా సంస్థలు నడుస్తున్నాయని, వీటి ద్వారా ప్రతి ఏడాదీ దాదాపు 32,000 మంది నర్సులు పట్టభద్రులవుతున్నారని, దరిమిలా గత కొన్నేళ్లుగా సుమారు 6,000 నర్సింగ్ సీట్లు భర్తీ కాకుండా మిగిలిపోతున్నాయని సమీక్షలో అధికారులు మంత్రికి వివరించారు. 2014 నుంచి నేటి వరకు 243 నర్సింగ్ కాలేజీలు, స్కూళ్లు మంజూరు చేయబడ్డాయని వారు తెలిపారు. ఇవన్నీ వివిధ సంస్థల స్వీయ ప్రతిపాదనల మేరకు (సుమోటో) వివిధ ప్రభుత్వాలు మంజూరు చేశాయి. ఇందుకు భిన్నంగా మొదటిసారిగా కూటమి ప్రభుత్వం గత ఏడాది రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటుకు ఔత్సాహిక సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ ప్రకటనకు స్పందించి వచ్చిన దాదాపు 345 దరఖాస్తులు హైపవర్ కమిటీ పరిశీలనలో ఉన్నాయి. ఈ కారణాల వలన పరిస్థితిని చక్కదిద్దేందుకు మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కీలక నూతన నిర్ణయాన్ని ప్రకటించారు. గిరిజన ప్రాంతాలకు సంబంధించి ఈ విషయంలో మినహాయింపు ఉంటుందని మంత్రి తెలిపారు.

దాదాపు రెండు గంటల పాటు సాగిన సమీక్షలో హైపవర్ కమిటీ ఛైర్మన్, మాజీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఉప్మాక దుర్గాప్రసాదరావు, ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ సౌరభ్ గౌర్, డిఎంఇ డాక్టర్ రఘునందన్, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్ శ్రీమతి సుశీల, ఇతర పలువురు ఉన్నతాధికారులు, నర్సింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సుమోటో ప్రతిపాదనలను పరిశీలనకు చేపట్టరాదన్న నిర్ణయానికి సంబంధించిన లోతుపాతులను మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఛైర్మన్, మాజీ హైకోర్టు న్యాయమూర్తి తో చర్చించారు.

**మారుతున్న డిమాండ్‌లకు అనుగుణంగా నర్సులకు శిక్షణ ఇవ్వాలి-మంత్రి**

2029 నాటికి రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ఆరోగ్య రంగంలో లభించే అవకాశాలపై సమీక్షలో చర్చ జరిగింది. ఈ రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలున్నాయని, నర్సింగ్ శిక్షణలో తగు మార్పులతో పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించవచ్చని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అన్నారు. జెరియాట్రిక్ సేవలు (వృద్ధుల ఆరోగ్య అవసరాలు), శిశు సంరక్షణ సేవలు, మానసిక ఆరోగ్య సేవలకు డిమాండ్ బాగా పెరుగుతున్నందున నర్సింగ్ శిక్షణలో ఈ అంశాలను పొందుపర్చాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ నర్సింగ్ విద్యా సంస్థల్లో త్వరలో ఈ అంశాలకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ రెసిడెన్సీ ప్రోగ్రాంను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని రిజిస్ట్రార్ శ్రీమతి సుశీల తెలిపారు.

నర్సింగ్ విద్యా సంస్థల్లో వార్షిక బోధనా ఫీజు పెంపుపై సమీక్షా సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. ఫీజుల సవరణ దాదాపు పదేళ్ల క్రితం 2017లో జరిగిందని, అప్పట్నించి ద్రవ్యోల్బణం కారణంగా ఖర్చులు పెరిగిపోవడంతో కాలేజీల నిర్వహణ కష్టతరమైందని, ఫీజులు పెంచాలని నర్సింగ్ విద్యా సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ అంశాన్ని శాస్త్రయుక్తంగా పరిశీలించి నివేదికను సమర్పించేందుకు హైపవర్ కమిటీ ఛైర్మన్, మాజీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ దుర్గాప్రసాదరావు ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి, త్వరలో కమిటీ నివేదిక మేరకు ఈ అంశాన్ని పరిశీలిస్తామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

# దేశంలో 25% పెట్టుబడుల ఆకర్షణతో తొలి స్థానంలో ఆంధ్రప్రదేశ్

- **కుల మత ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేలా కుట్రలు**
- **జువ్వలదిన్నె ప్రాజెక్టుపై పై నీచ రాజకీయానికి పాల్పడుతోంది**
- **మత్స్యకారులను రెచ్చగొట్టేలా రాజకీయాలకు పాల్పడుతున్నారు**
- **విధ్వంస రాజకీయాలే వారి ఎజెండా**
- **అధికారంలో ఉన్న ఐదేళ్లు నిద్రపోయారు**
- **వర్స్ టెండరింగ్ పేరుతో రాష్ట్రంలో విధ్వంస పాలన**
- **పోర్టు పనులను చేపట్టిన సంస్థలను బెదిరించి బినామీల పేరిట వాటాలు రాయించుకున్న చరిత్ర వారిది**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : పెట్టుబడులు తీసుకొచ్చి.. పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంటే.. కడుపు మంటతో ఓర్వలేక మాజీ సీఎం పెద్దలు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడని.. రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భవనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర రోడ్లు ఉ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తీర ప్రాంతం, మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు.. ఆంధ్రప్రదేశ్ లో నేడు పెట్టుబడుల అనుకూల వాతావరణం ఉండటం, భారీగా పెట్టుబడులు రాష్ట్రానికి తరలి రావడాన్ని జీర్ణించుకోలేక, ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ప్రైవేట్ పరం చేస్తున్నామంటూ ప్రతిపక్షం చేస్తున్న విమర్శలు పూర్తిగా వాస్తవ విరుద్ధమని కొట్టిపారేశారు.. నేడు సచివాలయంలోని 4 వ బ్లాక్ లోని పబ్లిసిటీ సెల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎం. టీ కృష్ణబాబు సంయుక్తంగా పాల్గొన్నారు.

**పెట్టుబడిదారులను భయభ్రాంతులకు గురిచేయడమే పనిగా పెట్టుకున్న గత ప్రభుత్వం** : ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ... నేడు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే పెట్టుబడిదారులను భయభ్రాంతులకు గురిచేయడం ఒక కార్యక్రమంగా పెట్టుకుని మాజీ సీఎం పనిచేస్తున్నారని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు...నిన్న జువ్వెలదిన్నె ఫిషింగ్ హార్బర్ పర్యటలో జగన్ మోహన్ రెడ్డి చేసిన విమర్శలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి.. నేడు కేవలం తన రాజకీయ ఉనికి చాటుకోవడానికి తప్ప, మత్స్యకారుల ప్రయోజనాల కోసం జగన్ మోహన్ రెడ్డి జువ్వలదిన్నెకు ఎంతమాత్రం రాలేదన్నారు.. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రైవేట్ పరంగా చేస్తున్నారన్న వార్తలు పూర్తిగా అవాస్తవమని మండిపడ్డారు..

**మత్స్యకారులను రెచ్చగొట్టేలా రాజకీయాలకు పాల్పడుతున్న మాజీ సీఎం** : మొత్తం 114 ఎకరాల జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ భూమిలో కేవలం 7 ఎకరాలు మాత్రమే సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ లిమిటెడ్‌కు కేటాయించామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.. 40 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, 900 మీటర్ల మేర ఉన్న జెట్టీలో 150 మీటర్లు మాత్రమే సదరు యూనిట్ కోసం వినియోగిస్తుంటే.. వాస్తవాలను ఏమార్చి.. గత ప్రభుత్వ నేతలు మత్స్యకారుల్ని రెచ్చగొట్టేలా రాజకీయం చేస్తున్నారన్నారు.. దీనివల్ల మత్స్యకారులకు ఏవిధమైన నష్టం లేదు.. పైగా స్థానికంగా మత్స్యకారులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయని మంత్రి తెలిపారు.

**విధ్వంస రాజకీయాలే వారి ఎజెండా** : రాష్ట్రంలో విధ్వంసంతో రాజకీయాలు చేయడం మొదటి నుంచి వారికి అలవాటేనని మంత్రి అన్నారు.. నేడు రాజకీయంగా తమ ఉనికిని కాపాడుకోవడానికి మాజీ సీఎం, ఆ పార్టీ నేతలు మతి చలించి మాట్లాడుతున్నారన్నారు.. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం నుంచి పరిశ్రమలను వెళ్లగొట్టిన ఆ పార్టీ నేతలు... నేడు ప్రతిపక్షంలో ఉండగా రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే, కూటమి ప్రభుత్వం మరింత బలపడుతోందని, పరిశ్రమలపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు..మూడేళ్లలో అధికారంలోకి వస్తాను.. పెట్టుబడులు పెట్టేవారిని అరెస్ట్ చేస్తామని బెదిరించడం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం.. తాము 2014 -- 2019 మధ్య అధికారంలో ఉన్నఏ ఒక్కపరిశ్రమను బెదిరించిన పరిస్థితి ఎంత మాత్రం లేదన్నారు.. కానీ గత ప్రభుత్వంలో అంతర్జాతీయ కంపెనీలను సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టకుండా బెదిరించారన్నారు...

**అధికారంలో ఉన్న ఐదేళ్లు నిద్రపోయిన గత ప్రభుత్వ పెద్దలు** : అధికారంలో ఉన్న ఐదేళ్లు నిద్రపోయి.. జువ్వలదిన్నెకు రాష్ట్రవాటా నిధులు కేటాయించని పార్టీ నేడు విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. కేంద్ర నిధులు రూ. 128 కోట్లు పక్కదారి పట్టించి నేడు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు.. జువ్వలదిన్నెకు రాష్ట్ర వాటా చెల్లించకుండానే, రెండేళ్ల క్రితమే ఫిషింగ్ హార్బర్ పూర్తయిందని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు.. మాజీసీఎం.. ప్రజలను సామాజికవర్గాల వారీగా రెచ్చగొట్టే ధోరణిలో భాగంగా మత్స్యకారులను కూడా నేడు రెచ్చగొడుతున్నారు.

**దేశంలో 25% పెట్టుబడుల ఆకర్షణతో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్** : దేశంలో 4 శాతం విస్తీర్ణం లేని ఆంధ్రప్రదేశ్ ... నేడు దేశంలో 4 వంతు (25 శాతం) పెట్టుబడులు సాధించడం చూసి, ప్రతిపక్ష పార్టీకి కళ్లు కుడుతున్నాయన్నారు.. నేడు పెట్టుబడుల అనుకూల వాతావరణం ఏర్పడటం, భారీగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడాన్ని ప్రతిపక్షం జీర్ణించుకోలేక, దుష్ప్రచారం చేస్తోందన్నారు. చివరకు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, మంత్రులను సైతం బెదిరించే కార్యక్రమాలకు ఆ పార్టీ పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులను తమ ప్రభుత్వ హాయాంలో 2014 -- 19 మధ్య పునాది రాయి వేశాం.. నేడు 4 పోర్టులకు సంబంధించి 95 శాతం పనులు పూర్తయితే మాజీ సీఎం ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలన్నారు.. నేడు ఒక కరపత్రికను అడ్డంపెట్టుకుని మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మాజీ సీఎం గతంలోనే జువ్వలదిన్నెను జాతికి అంకితం చేస్తే, నేడు అక్కడ జరిగే అభివృద్ధి కళ్ల ముందు కనపడటం లేదా అని మండిపడ్డారు..

**రివర్స్ టెండరింగ్ పేరుతో రాష్ట్రంలో విధ్వంస పాలన** : ప్రభుత్వాలు అనేది నిరంతర ప్రక్రియ ఏదైనా ఒక ప్రభుత్వం ఒక ప్రాజెక్టు మొదలుపెడితే, దానిని ఆ తర్వాత ప్రభుత్వాలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంటుంది.. కానీ గతంలో మాజీ సీఎం రాజధాని అమరావతి, పోలవరం, పోర్టుల వంటివి రివర్స్ టెండరింగ్ పేరుతో విధ్వంసం సృష్టించిన పరిస్థితులు చూశామన్నారు.

**పోర్టు పనులను చేపట్టిన సంస్థలను బెదిరించి బినామీల పేరిట వాటాలు రాయించుకున్న చరిత్ర వారిది** : గత ప్రభుత్వంలో ఆయా పోర్టుల అభివృద్ధి పనులు చేపట్టిన సంస్థలను బెదిరించి, భయపెట్టి, తమ బినామీల పేరిట వాటాలు రాయించుకుని, షేర్ లు మార్పించుకున్న చరిత్ర మాజీసీఎం దేనన్నారు... పోర్టులకు సంబంధించి, తప్పుడు డిజైన్ లతో రాత్రికి రాత్రే డీపీఆర్ లు మార్చేసిన పరిస్థితులు సైతం నాటి గత ప్రభుత్వ పాలనలో చూశామన్నారు... కనీసం భూసేకరణ పూర్తి చేయకుండా, వివాదాస్పద భూముల్లో పనులు ప్రారంభించడంతో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటిని సరిదిద్ది తిరిగి పట్టాలెక్కించామన్నారు... ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్రంలోని పోర్టులు, ఫిషింగ్ హార్బర్ లు పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇవ్వనున్నామని మంత్రి తెలిపారు..

రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు, పెట్టుబడిదారులను బెదిరిస్తూ.. వారి అంతు తేలుస్తామని చెప్పడానికి అసలు ఆ పార్టీ నేతలు ఎవరని మంత్రి ప్రశ్నించారు. ఇంతటి అరాచకాలు సృష్టిస్తోన్న ఆ పార్టీ ముందుగా తన పార్టీ పేరును గొడ్డలి పార్టీగా పేరు మార్చుకోవాలని మంత్రి సలహా ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో పరిశ్రమలు, పెట్టుబడులు వస్తే, రాజకీయంగా, రాబోయే ఎన్నికల్లో తమ ఉనికికే ప్రమాదమని తెలిసే ఈ బెదిరింపులకు మాజీ సీఎం పాల్పడుతున్నారన్నారు..

**దేశ రక్షణ, మత్స్యకార వర్గాల అభ్యున్నతికి సాగర్ డిఫెన్స్ సంస్థ అండగా నిలుస్తుందన్న మంత్రి కొల్లు రవీంద్ర** : మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం గురించి మాజీ సీఎం మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మాజీ సీఎం రాజకీయం చేయడం, కులాలు మతాల మధ్య చిచ్చురేపడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. మాజీ సీఎం కి తల్లి మీద ప్రేమ లేదు, భక్తి లేదు. చెల్లి మీద భక్తి లేదు, రాష్ట్రం మీద భక్తి లేదు, చివరికి దేశ భక్తి కూడా లేదు. తీర ప్రాంత రక్షణకు కీలకంగా నిలిచే సాగర్ డిఫెన్స్ సంస్థ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తే, తరిమేస్తాను అని మాజీ సీఎం మాట్లాడటం సిగ్గుచేటు. తమిళనాడు బోర్డర్ లో ఉన్నటువంటి మత్స్యకారులు మన ప్రాంతానికి వచ్చి, ఆంధ్ర రాష్ట్ర తీర ప్రాంతానికి వచ్చి స్పీడ్ బోట్లతో ఇబ్బంది కలిగిస్తున్నారు. ఆ సమస్య పరిష్కరించడమే లక్ష్యంగా. 2017వ సంవత్సరంలో 18 మెరైన్ బోట్లు ఏర్పాట్ఉయా చేశాం. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు మెయింటెనెన్స్ చేయడానికి నిధులు కేటాయించకుండా పాడు చేశాడు, సిబ్బందికి జీతాలు ఇవ్వకుండా తరిమేశారు. ఇప్పుడు ఈ విషయం తెలిసిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటి కోటి 20 లక్షల రూపాయల ఖర్చు చేసే బోట్లని దాదాపు 600 హార్స్ పవర్ ఇంజిన్లు ఉన్నటువంటి నాలుగు బోట్లని ఏర్పాటు చేసాం. జూన్ నాటికి అక్కడ ఉన్నటువంటి మత్స్యకారులందరినీ కూడా భాగస్వామ్యం చేసి మరికొన్ని బోట్లు కూడా ఏర్పాటు చేస్తాం.

సమస్యపై 144 గ్రామాలకు చెందిన గ్రామకాపులు మీటింగులు పెట్టుకున్నారు. అయినప్పటికీ మాజీ సీఎం రాజకీయం చేయడం సిగ్గు చేటు, ఫిషింగ్ హార్బర్ నేనే కట్టానని చెబుతున్న మాజీ సీఎం ఎందుకు వినియోగంలోకి తీసుకురాలేదో సమాధానం చెప్పాలి. కాకినాడ, విశాఖపట్నం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్లు ఇప్పుడు రన్నింగ్ లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ నిధులన్నీ కూడా దారి మళ్లించారు. భవిష్యత్తు 30, 40 సంవత్సరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జెట్టీలు కట్టడం జరిగింది.

# వైద్య కళాశాలలు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగులు సాధించాలి

- **రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పిలుపు**
- **ఎన్టీఆర్ ఆరోగ్య వర్శిటీలో డీసిజ్ మానిటరింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి**



**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్ )**:ఎన్ఐఆర్ఎఫ్ ( ది నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ (ఫ్రేం వర్క్ ) ర్యాంకుల సాధన కోసం ప్రభుత్వ వైద్య కళాశాలలు కృషి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ ర్యాంకింగ్ రావడంవల్ల సదరు కళాశాలలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో గురువారం రూ. 6 కోట్లతో ఏర్పాటుకాబోతున్న డీఎండీసీ (డీసిజ్ మానిటరింగ్ అండ్ డెసిషన్ మేకింగ్ సెంటర్) కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. లాన్సెట్ వంటి అంతర్జాతీయ స్థాయి జర్నల్స్ లో రాష్ట్ర వైద్యుల పరిశోధనపత్రాలు ప్రచురితం జరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. సుమారు 4వేల కోట్ల రూపాయలతో బోధనాసుపత్రుల అభివృద్ధికోసం పరిపాలనా ఆమోదిత ఉత్తర్వులు వెలువడినప్పటికీ అందుకు సంబంధించిన చర్యలు కనిపించడంలేదని విచారం వ్యక్తంచేశారు. సూపరిటెండెంట్స్, ప్రిన్సిపాళ్లు ఈ విషయంలో సమన్వయంతో వ్యవహరించి, అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పూర్వ వైద్య విద్యార్థులు చదివిన కళాశాలలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తున్నారని, ప్రణాళికబద్ధంగా వారి సేవలు పొందాలని బోధనాసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళ్లను కోరారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించిన 30 పాయింట్స్ అజెండాలోని అంశాలను అమలుచేసేందుకు నిరంతరం కృషి జరగాలని తెలిపారు.

**ఆత్మహత్యలు కళాశాలల్లో జరగకుండా చూడాలి!** : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ వైద్య కళాశాలల్లో ఆత్మహత్యలు అనేవి జరగకుండా చూడాలని ప్రిన్సిపాళ్లను కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో కలిపి 7వేల మంది బోధకులు ఉన్నందున ఒక్కొక్కరు కనీసం పది నుంచి 20 మంది విద్యార్థుల ప్రవర్తన, ఆలోచనలను గమనించి, వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని కోరారు. ఒత్తిడిలో ఉన్న ముఖ్యంగా ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం ప్రముఖ మానసిక వైద్యురాలు డాక్టర్ అపర్ణ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పరిధిలోని ఐడీఎస్‌పి (ఇంటిగ్రేటెడ్ డీసిజ్ సర్వైలెన్స్ ప్రాజెక్టు) ద్వారా డీఎండీసీ కార్యకలాపాలు కొనసాగుతాయన్నారు.

డీఎండీసీ వద్ద ఉండే టెక్నాలజీ ద్వారా జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో వచ్చే వ్యాధుల గురించి ముందస్తుగానే పసిగట్టి, అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలు ఉంటుందన్నారు. అడ్వాన్స్ వార్నింగ్ అడ్వయిజరీ ఫర్ రీసిలియంట్ ఎకో సిస్టమ్ (అవేర్)తో డీఎండీసీ అనుసంధానం చేస్తామని వివరించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో చదివే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేందుకు వీలుగా గ్రౌండ్లను అభివృద్ధిచేసేందుకు ఎన్టీఆర్ ఆరోగ్య వర్శిటీ ద్వారా . 10 లక్షల చొప్పున ఇప్పటికే కర్నూలు, తిరుపతి, విశాఖలోని ప్రభుత్వ వైద్య కళాశాలలకు ఇచ్చామని తెలిపారు. ఫెర్టిలిటీ సంబంధ పోస్టు డాక్టరల్ ఫెలోషిప్స్ కోర్సులను ప్రారంభించాలని విశ్వవిద్యాలయాన్ని కోరారు.

**కొత్త కోర్సుల ప్రారంభానికి చర్యలు!** : విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ సాయిసుధీర్, డాక్టర్ లక్ష్మీ సూర్యప్రభ మాట్లాడుతూ వైద్య కళాశాలల్లో బీఎస్సీ ఫ్యామిలీ ఎమర్జెన్సీ మెడిసిన్, ఫోరెన్సిక్ నర్సింగ్ కోర్సులను ప్రవేశపెట్టబోతున్నామన్నారు. బయోఫిజిక్స్ కోర్సులను కూడా ఐఐటీ చెన్నై, ఐఐటీ న్యూఢిల్లీ వారి సాయంతో ప్రవేశపెట్టేందుకు ఆలోచన చేస్తున్నామన్నారు. విజయవాడ, విశాఖ, కాకినాడ, ఇతర బోధనాసుపత్రుల్లో నిర్మాణాలు చేపట్టేందుకు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవరోధం(విదేశాల నుంచి నిధులు తెప్పించేందుకు)గా ఉన్న నియమ నిబంధనలు (ఎఫ్ సిఆర్ఎ), ఇతర అంశాల్లో వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆంధ్ర వైద్య కళాశాల, కాకినాడ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ సంధ్యరాణి, డాక్టర్ విష్ణువర్ధన్ లకు క్రీడల అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ. 10 లక్షల చొప్పున చెక్కను మంత్రి శ్రీ సత్యకుమార్ అందచేశారు.

లిరూఫ్ టాప్ సోలార్ ప్యానల్ ను ప్రారంభించిన మంత్రిలి కెనరా బ్యాంక్ వారు సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సుబులిటీ) కింద ఎన్టీఆర్ ఆరోగ్య వర్శిటీ భవనం పై అంతస్తులో ఏర్పాటుచేసిన 100 కేవీ సోలార్ ప్యానల్స్ ను మంత్రి సత్యకుమార్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.

# తెలంగాణపై నిప్పుల వాన




- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు.. రానున్న మూడు రోజులు గడ్డుకాలమే
- నిజామాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాల్లో వడగాలుల తీవ్రత
- ఎండల ధాటికి అల్లాడుతున్న రాష్ట్రం.. జాగ్రత్తలు తప్పనిసరి

**హైదరాబాద్, ఏప్రిల్ 16(జర్నలిస్ట్ ఫైల్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎండలు భగభగలాడుతున్నాయి. భానుడి భగభగలకు రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఇప్పటికే 43 డిగ్రీల మార్కును దాటగా, రానున్న మూడు రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండబోతోందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి మరియు హైదరాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని అధికారులు సూచిస్తున్నారు.రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా ఒకటి నుంచి రెండు డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉంది. ఎండ తీవ్రతతో పాటు వడగాలులు కూడా తోడవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం 11 గంటల నుంచే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. రాబోయే 72 గంటల పాటు రాష్ట్రంలో వడగాల్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఈరోజు నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపింది. వడగాలులు వీచే అవకాశం ఉన్న జిల్లాలకు వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మరియు గర్భిణులు ఎండల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా కాటన్ దుస్తులు ధరించాలని, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా ప్రధాన జంక్షన్ల వద్ద మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలను ఆదేశించింది. ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయిలో పెరుగుతోంది.వాతావరణంలో సంభవిస్తున్న ఈ మార్పుల వల్ల వ్యవసాయ పనులపై కూడా ప్రభావం పడుతోంది. ఎండలు ముదురుతుండటంతో పశువుల సంరక్షణ విషయంలో కూడా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ సూచించింది. ఈ నెల చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవి కాలంలో ముందస్తు జాగ్రత్తలే ప్రాణరక్షణకు మార్గమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు బులెటిన్లను విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తోంది.

## వర్షాకాలం లోపే నాలా విస్తరణ పనులు పూర్తి చేయాలి-హమీద్ పటేల్



**గంగాధర్ (జర్నలిస్ట్ ఫైల్):** కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ ఏ మరియు బీ బ్లాకుల మధ్య ఉన్న ఓపెన్ నాలా సమస్యను వర్షాకాలం లోపే పరిష్కరించాలని, యుద్ధ ప్రాతిపదికన నాలా విస్తరణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ అధికారులకు సూచించారు. బుధవారం ప్రేమ్‌నగర్ ప్రాంతంలో జీహెచ్‌ఎంసీ ఈఈ శిరీష, ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ అధికారి సందీప్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న సీవరేజ్ పైపులైను పనుల్లో నాణ్యత పాటించాలని, స్థానికులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్టరును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, నాయకులు రూపారెడ్డి, రమేష్, యాదగిరి, గిరి గౌడ్, వెంకటేష్ యాదవ్, అబేద్ అలీ, రాజు, రాజీ రెడ్డి, సైదులు, సత్తిబాబు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**గంగాధర్ (జర్నలిస్ట్ ఫైల్):** గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో కొద్దిరోజుల క్రితం కంకణాల లచ్చిరెడ్డి అనారోగ్యంతో మరణించగా వారు నిరుపేద కుటుంబం అవ్వడంతో అతని సతీమణి వెంకటమ్మ రేకుల షెడ్డు లో ఒంటరిగా ఉండడం తో ఇట్టి విషయం తెలుసుకున్న గంగాధర మండల లయన్స్ క్లబ్ వారు 18500 రూపాయలు, గ్రామ రెడ్డి సంఘం 20,000 రూపాయలు,మరియు గ్రామ ప్రజలు 18000 రూపాయలు ఇవ్వగా బుధవారం రోజున లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొత్తం 51500 రూపాయలు కంకణాల వెంకటమ్మ ఇల్లు నిర్మించుకొవడానికి ఆర్థిక సహాయం అందించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దం నగేష్, అనంతరెడ్డి,ఇప్పలపెల్లి శంకరయ్య, సమ్మయ్య,కదారి అభిలాష్, విజేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు తదనంతరం ఆర్థిక సహాయం చేసిన దాతలకు వెంకటమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## NMMS టాలెంట్ టెస్టులో జిల్లా టాపర్ ... నారిశెట్టి విజయశ్రీ మహాలక్ష్మి నాయుడు





**సిరివెళ్ల (జర్నలిస్ట్ ఫైల్):** మండల పరిధిలోని రాజనగరం గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్నటువంటి నారిశెట్టి విజయశ్రీ మహాలక్ష్మి నాయుడు అను విద్యార్థిని తన ప్రతిభ చూపి జిల్లా టాపర్గా నిలిచారు. జిల్లాస్థాయిలో ఎంతోమంది తమ ప్రతిభను చాటుకొని నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ కు రాసిన టాలెంట్ టెస్టులో జిల్లా టాపర్గా నిలిచిన కారణంగా విజయ శ్రీ మహాలక్ష్మి యొక్క తల్లిదండ్రులు అయినటువంటి శివనాగానందిని నారి శెట్టి శివప్రసాద్ లను గ్రామ పెద్దలు ప్రముఖులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు నుండి అభినందనలు వెల్లువెత్తాయి. గ్రామీణ స్థాయి పల్లెటూరిలో విద్యాబుద్ధులు నేర్చుకుంటూ జిల్లా స్థాయిలో నిర్వహించిన మెరిట్ స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా టాపర్గా ప్రథమ స్థానంలో నిలవడం పట్ల రాజనగరం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది. తల్లిదండ్రులైనటువంటి శివప్రసాద్ శివ నాగనందిని దంపతులను సైతం అభినందించారు. నారి శెట్టి విజయశ్రీ, మహాలక్ష్మి నాయుడు యొక్క ప్రతిభ పాటవాలను తోటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని అత్యుత్తమ విజయాలు సాధిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న స్కాలర్‌షిప్‌లకు ఎంపిక అవుతూ పోటీ పరీక్షల్లో తిరుగులేని విజయాలను సాధించాలని పిలుపునిచ్చారు.

## ఆలయ అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్రుడు...



**-అటవీ శాఖ అధికారులు అనుమతిస్తే దేవాలయ అభివృద్ధికి కృషి...**

**గిద్దలూరు:** నంద్యాలబి గిద్దలూరు జాతీయ రహదారిలో నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీనర్స నరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించకుండా అటవీశాఖ అధికారులను ఆదేశించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ గారిని నర్స టెంపుల్ ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర కలెక్టర్ గారికి వినతిపత్రం అందించారు. ఈ ఆలయం ఎంతో పురాతనమైనది, చారిత్రాత్మకమైనది మరియు భక్తుల నమ్మకాలతో ముడిపడి ప్రతిరోజు ముఖ్యంగా పండగ దినాలలో వేలాదిమంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకునే ఆలయ పరిసరాలు, ప్రహరీ గోడ, టాయిలెట్ గదులు, పైప్‌లైన్,వంటి ఎటువంటి మరమ్మత్తు పనులు చేసినప్పటికీ అటవీ శాఖ అధికారులు పనులు జరుగకుండా నిలిపివేస్తున్నారని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర అర్జీ మేరకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

## ఇంటర్ కాలేజ్ ఫలితాలలో తనకల్లు ఎస్ జి ఎన్ ఆర్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ



**తనకల్లు, ఏప్రిల్ 16 (జర్నలిస్ట్ ఫైల్) :** తనకల్లు మండల ప్రభుత్వజూనియర్ కళాశాల మార్చి 2026న జరిగిన ఇంటర్ ఇడియట్ పబ్లిక్ పరీక్షలలో మొదటి సంవత్సరం 101 మంది విద్యార్థులకు గాను 96 మందికి 95% శాతం ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరం 127 మందికి గాను 122 మంది విద్యార్థులు 96% శాతం జిల్లాలోనే మంచి ఫలితాలు సాధించి మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ నందు బి మెహతాజ్ 470 మార్కులకు గాను 443 మార్కులు సాధించగా లక్ష్మీ ప్రసన్న బైపిసి గ్రూపు నందు 455/ 437 మార్కులతో బిందుప్రియ, 455/427 మార్కులతో సాధించగా ద్వితీయ సంవత్సరం గాను, కే ప్రత్యూష బైపిసి 1000 /మార్కులకు గాను 982 మార్కులు సాధించగా, మాహీర్ అనే విద్యార్థి 956 మార్కులు ఎంపీసీ గ్రూప్ నందు,సాయి త్రిష ఎంపీసీ గ్రూపు గాను 952 మార్కులతో సాధించగా, ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ అధ్యాపకుల కృషివలనే విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించగలరు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ అధ్యాపక బృందం ప్రమీల, అరుణ, రిజ్వాన,జయ చంద్ర, శ్రీనివాసులు, రమణారెడ్డి,బయ్యా రెడ్డి, ఓబులేసు,మధుసూదన్,మౌలాలికళాశాలసిబ్బందికి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు, ప్రభుత్వ కళాశాలలో కూడా చక్కటి బోధన అందిస్తున్న ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ప్రముఖ మేకప్ కళాకారుడు,నంది అవార్డు గ్రహీత రామబ్రహ్మం ఆచారి మృతి



**-రామబ్రహ్మం ఆచారి మృతి కళా రంగానికి తీరని లోటు**

**- కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల, ఏప్రిల్ 16 (జర్నలిస్ట్ ఫైల్) :** కళారాధన సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక సభ్యుడు, నంద్యాల శ్రీరామ డ్రస్ కంపెనీ నిర్వాహకుడు, మూడు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు పద్య పౌరాణిక నాటకానికి విశిష్ట సేవలు అందించిన మేకప్ కళాకారుడు రామబ్రహ్మం ఆచారి ఇటీవల అనారోగ్యానికి గురై మంగళవారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. గోపవరం గ్రామానికి చెందిన రామబ్రహ్మం ఆచారి మరియు తండ్రి శ్రీనివాస చారి, బాబాయ్ రామయ్య చారి, సోదరుడు బాలబ్రహ్మం ఆచారి శ్రీరామ అడ్రస్ కంపెనీ ద్వారా అనేక దశాబ్దాలుగా పద్య నాటక రంగానికి విశేష మైనటువంటి సేవలు అందించారు. 53 సంవత్సరాల వయసులోనే అకాల మృతి చెందిన రామబ్రహ్మం ఆచారి ఉత్తమ మేకప్ కు నంది పురస్కారం, కందుకూరి జిల్లా స్థాయి రంగస్థల పురస్కారం రాష్ట్ర ప్రభుత్వం నుండి అందుకున్నారు.వెంకటాచలం కాలనీలో ఉన్న రామబ్రహ్మం ఇంటి వద్ద కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ , కళారాధన సాంస్కృతిక సంస్థ సభ్యులతో కలిసి రామబ్రహ్మం పార్థివ శరీరానికి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ రామబ్రహ్మం ఆచారి నంద్యాల కళారాధన, కడప సవేరా ఆర్ట్స్,కర్నూలు లలిత కళా సమితి, రెండు తెలుగు రాష్ట్రాలలో అనేక నాటక, సాంస్కృతిక సంస్థలు ప్రదర్శించిన వేలాది పౌరాణిక పద్య నాటకాలకు,చారిత్రక నాటకాలకు అవసరమైన తెరలు కట్టడం,మైకులు, లైటింగ్ ఏర్పాటు చేయడం, పాత్రలకు అవసరమైన దుస్తులు,ఆభరణాలు సమకూర్చి, రంగస్థలం అలంకరణచేసి,పాత్రోచితంగా ఆహార్యం(మేకప్) అందించిన రూపశిల్పిగా చేసిన కళా సేవలు కళాకారుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతాయన్నారు.నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నంది నాటకోత్సవాలలో రవీంద్ర భారతి హైదరాబాదులో ప్రదర్శించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్ర ,నిజామాబాద్‌లో ప్రదర్శించిన రావణ ధాన్యమాలి, పార్వతీ పరిణయం వంటి నాటకాలకు పాత్రల రూపశిల్పిగా అద్భుతమైన మేకప్ అందించి ఆయా నాటకాలు విజయవంతంగా ప్రదర్శించడానికి దోహదం చేసిన కళాకారుడు రామబ్రహ్మం ఆచారి అని డాక్టర్ రవి కృష్ణ తెలిపారు. ఈ నాటకాలు కేవలం నంది నాటకోత్సవాలలోనే కాకుండా రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ప్రదర్శనలు ఇచ్చిన సమయంలో వీరు అందించిన కళా సేవలు మరువలేనివన్నారు. రామబ్రహ్మం మృతి కళా రంగానికి ముఖ్యంగా పౌరాణిక పద్య నాటకానికి తీరని లోటుగా మిగిలిపోతుందన్నారు. రామబ్రహ్మం ఆత్మకు శాంతి కలగాలని,వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆ నటరాజును కళారాధన ప్రార్థిస్తున్నదని తెలిపారు.బుధవారం నంద్యాలలో నిర్వహించిన అంత్య క్రియలలో అధిక సంఖ్యలో హాజరైన కళాకారులు అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ ఘనపరిచిన నలంద జూనియర్ కళాశాల విద్యార్థులు



**అభినందించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల, ఏప్రిల్ 16 (జర్నలిస్ట్ ఫైల్) :** బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో నంద్యాలలోని నలంద జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో ప్రభంజనం సృష్టించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ, నంద్యాలలోని మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని, విద్యార్థులను మరియు కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణానికి చెందిన నలంద జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం అభినందనీయని . కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అన్నారు.కేవలం అకడమిక్ ఫలితాలే కాకుండా జేఈఈ మెయిన్స్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లోనూ ప్రతిభ చూపడం విద్యార్థుల పట్టుదలకు నిదర్శనం అన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ, నంద్యాల ప్రాంత కీర్తిని పెంచుతున్న నలంద కళాశాల యాజమాన్యాన్ని ఏబీఎల్ రెడ్డి మరియు రామ్మోహన్ రెడ్డిలను,కృషి చేసిన అధ్యాపక బృందాన్ని మరియు ప్రోత్సహించిన తల్లిదండ్రులను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను," అని తెలిపారు . అనంతరం మంత్రి ఫరూక్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాతో సత్కరించి, వారి భవిష్యత్తు మరిన్ని విజయాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నలంద కళాశాల డైరెక్టర్లు ఏ.బి.ఎల్. రెడ్డి మరియు రామమోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం జేఈఈ మెయిన్స్‌లో మా విద్యార్థులు 92% ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం అన్నారు . విద్యార్థులకు ఇంటర్మీడియట్‌తో పాటు ఈఏపీసెట్ , జేఈఈ మెయిన్స్, నీట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణం, విశాలమైన తరగతి గదులు మరియు బాలబాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి మా కళాశాల ప్రత్యేకత. అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు,వారికివెన్నుముకగా నిలిచిన తల్లిదండ్రులకు మరియు నిరంతరం శ్రమించిన అధ్యాపక బృందానికి కళాశాల యాజమాన్యం హృదయపూర్వక ధన్యవాదాలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫలితాలు సాధించిన విద్యార్థులు సీనియర్ ఎంపీసీలో సునీత (988), ఎం. రంగ స్వాతి (984) మార్కులతో సత్తా చాటారని, సీనియర్ బైపీసీలో డి. షారుణ్ (982), యు. శృతి (981) ఉత్తమ మార్కులు సాధించారని. జూనియర్ ఎంపీసీలో గయ నరసింహుడు (465), సునంద (464), ఉమాదేవి (461), అజయ్ కుమార్ (461), ప్రవల్లిక (461), లక్ష్మీదేవి (460) మార్కులతో అగ్రస్థానంలో నిలిచారని. జూనియర్ బైపీసీలో యామిని (444), రూబీనవి (441) మార్కులు సాధించారని . జూనియర్ సిఇసిలో విద్యార్థులు 450, 425 మార్కులతో రాణించారని తెలిపారు .

## తీరిన చిరకాల కోరిక.. పట్టాలెక్కనున్న కాకినాడ డైలీ సర్వీసు



**శేరిలింగంపల్లి, (జర్నలిస్ట్ ఫైల్) :** చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి ప్రాంతవాసుల చిరకాల కోరిక నెరవేరుస్తూ లింగంపల్లి - కాకినాడ టౌన్ ఎక్స్‌ప్రెస్ (12775/12776) ఏప్రిల్ 21 మంగళవారం నుంచి రోజువారీ సర్వీసుగా అందుబాటులోకి రానుంది. గతంలో సోమ, బుధ, శుక్రవారాల్లో మాత్రమే నడిచిన ఈ రైలు, ఇకపై మంగళ, గురు, శని, ఆదివారాలతో కలిపి వారం మొత్తం సేవలు అందించనుందని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంతంలో స్థిరపడిన ఆంధ్ర వాసులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, గత ఏడాది కాలంగా చేసిన కృషి సఫలమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, రైల్వే మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్, దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, సీపీఆర్ఓ ఏ శ్రీధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రైలును రెగ్యులర్ చేయించడంలో శేరిలింగంపల్లి బీజేపీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ రైల్వే అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ కీలక పాత్ర పోషించారని అభినందించారు. ఈ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజూ రాత్రి 7.00 గంటలకు లింగంపల్లిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6:03 గంటలకు కాకినాడ చేరుకుంటుందని ఆయన వివరించారు.

## ఎస్వీఎస్ ట్రస్ట్ చలివేంద్రంలో... దాహార్తులకు మజ్జిగ పంపిణీ సేవలు



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):**వేసవి ఎండతీవ్రత పెరుగుతున్న క్రమంలో, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ చలివేంద్రం ను ఏర్పాటు చేసి, మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని , వ్యాపాలవేత్త, సేవాభిలాషి కోట వెంకట మోహన్ రావు పేర్కొన్నారు. గురువారం స్థానిక బాలాజీ రావు పేట లోని తడికల మిల్లు సమీపంలో ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రలో, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మోహనరావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పురపాలక సంఘం ప్రోత్సాహంతో శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ చలివేంద్రం ను ఏర్పాటు చేయడం హర్షనీయ మన్నారు.ప్రతి గురువారం దాతల సహకారంతో చలివేంద్ర లో, మజ్జిగ పంపిణీ చేయడం ముదాహమన్నారు. మజ్జిగ పంపిణీ సేవలో, తనను కూడా భాగస్వామిని చేయడం సంతోషంగా ఉందన్నారు.ట్రస్ట్ నిర్వాహకులు ఆర్. వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలే ధ్యేయంగా ఏర్పడిన శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ చలివేంద్రం సేవలను వేసవి కాలమంతా కొనసాగిస్తామన్నారు. ట్రస్ట్ చేపట్టిన కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, మదుపల్లి చంద్రశేఖర్, గుడివాడ బాలకృష్ణ, జంజం రామారావు, ట్రస్ట్ సేవాదళ్ విభాగశీ అధ్యక్షులు కోట లీలా సత్యనారాయణ గుప్త, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి సంకీర్తన బృందం అధ్యక్షరాలు మూర్తి అనురాధ ,ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## డిప్యూటీ స్పీకర్ మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారు

- లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్



**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్):** ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుపై లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. ఆకివీడులో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఆయన వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గురువారం తాడేపల్లి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రఘురామకృష్ణరాజు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ విజయ్ కుమార్ స్పందించారు.ఆకివీడు పెదపేటలో జరిగిన ఘర్షణలు పక్కా ప్రణాళికతోనే జరిగాయని ఆయన ఆరోపించారు. జనసేన కార్యకర్తలను ప్రేరేపించి సంఘర్షణలకు దారి తీసినట్లు విమర్శించారు. ఈ ఘటనలో ఎస్సీ వర్గాలపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. పెదపేటలోని స్థలం ఎస్సీలు సామాజిక కార్యక్రమాలకు వినియోగించే ప్రదేశమని తెలిపారు.

మత విషయాల్లో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని రఘురామకృష్ణరాజుపై విజయ్ కుమార్ మండిపడ్డారు. చర్చిలను కూల్చుతామని చెప్పడం తగదని, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటే ముందుగా సీఎం చంద్రబాబు నివాసం నుంచే ప్రారంభించాలని వ్యాఖ్యానించారు.

**సీఎం చంద్రబాబు స్పష్టత ఇవ్వాలి**

ఎస్సీ సర్టిఫికేట్ల రద్దు అంశంపై కూడా ఆయన స్పందించారు. చట్ట ప్రక్రియ లేకుండా ఎవరైనా సర్టిఫికేట్ రద్దు చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పులు కూడా దీనిపై స్పష్టత ఇచ్చాయని తెలిపారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. రఘురామకృష్ణరాజు వ్యాఖ్యలు టీడీపీ అధికారిక వైఖరేనా అని ప్రశ్నించిన విజయ్ కుమార్, సీఎం చంద్రబాబు దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు స్పందించకపోవడం పై కూడా ప్రశ్నలు లేవనెత్తారు. తనపై వచ్చిన విమర్శలను ఖండిస్తూ, తాను చేసిన అభివృద్ధి పనులు రికార్డులో ఉన్నాయని చెప్పారు. వ్యక్తిగత విమర్శలు చేయలేదని, నిరూపిస్తే రాజీనామా చేస్తానని చేసిన సవాల్‌ను రఘురామకృష్ణరాజు స్వీకరించలేదని పేర్కొన్నారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం పేదలను అధికారంలోకి తీసుకురావడమేనని, మహాత్మా పూలే, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పనిచేస్తున్నామని విజయ్ కుమార్ తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## నేడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలపై అన్ని శాఖల అధికారులపై సమీక్ష



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ) :** ఎంపీడీవో కార్యాలయం లో నేడు ఈనెల 23 నుంచి 28 వరకు జరుగు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజ మహోత్సవాలు నిర్వహణ విధానంపై అన్ని శాఖల అధికారులను సమన్వయపరిచి వారు నిర్వహించవలసిన విధి నిర్వహణపై దిశా నిర్దేశం చేయడానికి సమావేశం నిర్వహిస్తున్నట్లు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో చంద్రమోహన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్తీక్ ,డిప్యూటీ తాసిల్దార్ జాన్సన్ తదితరులు ఉన్నారు.

## స్వీయ జనగణనలో భాగస్వాములకండి : ఎమ్మెల్యే నసీర్

- కచ్చితమైన సమాచారం అందించండి
- జనగణన దేశ భవిష్యత్తుకు పునాది
- జనగణనపై ఎమ్మెల్యే నసీర్‌ను కలిసిన మునిసిపల్ అధికారులు
- మొబైల్ లో స్వీయగణన పూర్తి చేసిన ఎమ్మెల్యే



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** దేశంలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జనగణన ప్రక్రియ ప్రారంభమైందని, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ను మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ సాంబశివరావు, సిబ్బంది వచ్చి కలిశారు. ఆన్ లైన్ ద్వారా జనాభా నమోదు వివరాల గురించి ఎమ్మెల్యే నసీర్ కు తెలియజేశారు. ఎమ్మెల్యే మొబైల్ లో ఎలా జనగణన చేపట్టాలనే అంశాలను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీ నుంచి ఇంటింటి సర్వే ద్వారా భారత ప్రభుత్వం జనగణన చేపట్టిందని తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుంచి ఆన్ లైన్ లో ఎవరికి వారు జనాభా స్వీయ గణన చేపట్టవచ్చని . దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనగణనలో జనాభా, విద్య, ఉపాధి, నివాస పరిస్థితులు వంటి అనేక అంశాలపై సమాచారం సేకరిస్తారని వివరించారు. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వ పథకాలు రూపొందించడానికి వీలవుతుందని, ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి, ఆరోగ్య సేవలు, విద్యా రంగాలకు ఇది ఎంతో ఉపయోగమని తెలిపారు. సమగ్ర, కచ్చితమైన జనగణన దేశ ఆర్థిక ప్రణాళికకు పునాది వంటిదని, ప్రజలు కూడా నిజమైన సమాచారం అందించి ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జనగణన కేవలం గణాంకాల సేకరణ మాత్రమే కాద, దేశ భవిష్యత్ అభివృద్ధికి మార్గదర్శకమైన ముఖ్య కార్యక్రమమని తెలిపారు. ఇప్పటి గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు ఇస్తున్నారన్నారు.

## సిబిఎస్ టెన్త్ ఫలితాల్లో వివేకా నూరు శాతం ఫలితాలు



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):**మార్కులకోసం విద్య అనేవిధానం నుండి మానశిక పరివర్తన, సృజనాత్మకతను పెంపొందించి, ఉజ్వల భవిష్యత్ కు నాంధి పలికే బోధనే,సిబిఎస్ సిలబస్ అని, సిబిఎస్ సిలబస్ టెన్త్ ఫలితాల్లో తమ విద్యార్థుల నూరుశాతం విజయాల అభినందన సభలో వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావి పాటి వీరనారాయణ తమ హర్షాన్ని వెలిబుచ్చారు. స్థానిక బుర్రిపాలెం రోడ్ లోని వివేక సెంట్రల్ స్కూల్ ప్రాంగణంలో గురువారం, సిబిఎస్ సెంట్ టెన్త్ ఫలితాల్లో, విజేతులైన విద్యార్థుల అభినందన సభా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివేకా సెంట్రల్ స్కూల్ నుండి సిబిఎస్ సిలబస్ ద్వారా టెన్త్ పరీక్షలకు 67 మంది హాజరు కాగా, 60 శాతం పైగా మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల, విజేతులైన విద్యార్థులు అభినందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ్ కెల్లా, హోమశ్రేష్ట గొట్టిముక్కల, 94% మార్కులు సాధించగా, రుషిల్ సాయి, జ్యోషి 93% మార్కులు, శ్రీవివేక్ 92% మార్కులు, పదిమంది విద్యార్థులు 90 శాతం మార్కులతో, వారి ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా వివేకా సెంట్రల్ స్కూల్ సీఈవో వెంకట్ రామ్, సెంట్రల్ స్కూల్ విద్యార్థుల పురోగతి కోసం చేస్తున్న కృషిని వక్తులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యా సంస్థల డైరెక్టర్ రావు పార్టీ వేర్ నారాయణ మాట్లాడుతూ సిబిఎస్ సిలబస్ ప్రాధాన్యతను వివరించారు. మారుతున్న విద్యా విధానంలో సరికొత్త అధ్యాయమైన సీబీఎస్ సిలబస్ ను, 2010లో వివేకా సెంట్రల్ స్కూల్ ద్వారా ప్రారంభించడం జరిగిందన్నారు. రెండున్నర దశాబ్దాల కాలంలో సిబిఎస్ సిలబస్ ద్వారా తమ విద్యా సంస్థ నుంచి ఎంతోమంది ఉన్నతంగా ఎదిగిన అంశాన్ని గుర్తు చేశారు. మానవ వనరుల అభి వృద్ధి శాఖ నుండి విద్యాసంస్థకు గుర్తింపు కూడా లభించినట్లు తెలిపారు. మానసిక పరివర్తన సృజనాత్మకత, ఎంచుకున్న రంగంలో అద్భుతాలు సృష్టించేందుకు సిబిఎస్ సిలబస్ ఎంతగానో దోహదపడుతుందని, సెంట్రల్ గవర్నమెంట్ రూపొందించిన ఈ సిలబస్ ను, 56 దేశాల్లో విద్యార్థులకు చేరువవుతున్న తీరును వివరించారు. అనంతరం విజేతలను, స్కూల్ ద్వారా మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రామరాజు, సీఈఓ వెంకట్రామ్, ప్రిన్సిపాల్ శంకర్,మురళి, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ... కులాలమధ్య చిచ్చుపెట్టేవిధానం మానుకో...

- అర్చక సమాజానికి క్షమాపణ చెప్పాలి
- బ్రాహ్మణ ఐఖ్యవేదిక, అర్చక సమాఖ్య డిమాండ్



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్) :** పద్మశ్రీ పొందిన మందకృష్ణ మాదిగ సమాజంలో కులాల మధ్య చిచ్చు పెట్టే తీరుగా, బ్రాహ్మణులను కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరైన విధానం కాదని, వాస్తవం తెలుసుకుని బ్రాహ్మణ సమాజానికి మందకృష్ణ బేషరత్తుగా క్షమాపణలు చెప్పాలని అర్చక సమాఖ్య, బ్రాహ్మణ ఐఖ్యవేదిక నాయకులు తమ గళం విప్పారు. స్థానిక గంగానమ్మ పేటలోని వేణుగోపాలస్వామి ఆలయ కళ్యాణ మండపంలో గురువారం అర్చక సమాఖ్య, బ్రాహ్మణ ఐఖ్యవేదిక సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అర్చక సమాఖ్య రాష్ట్ర నాయకులు తమిరిశ అనంతాచార్యులు మాట్లాడుతు అర్చకత్వంలో ఒక బ్రాహ్మణులే ఉన్నారు అనే భ్రమలోంచి మందకృష్ణ బయటికి రావాలన్నారు. హిందువులు ఆరాధించే అనేక దేవతల, దేవుళ్ళ ఆలయాలలో, హిందువులైన అనేక కులాలవారు అర్చకులుగా వారి సేవలు అందిస్తున్నారని అన్నారు. బ్రాహ్మణులు వంశపారం పర్యంగా అర్చకత్వం చేస్తున్న దేవాలయాలకే పరిమితంగా ఉన్నారనిఅన్నారు. బ్రాంహణ సమాజంలో అర్చకుడైన యువకుడికి వివాహం చేసుకునేందుకు అమ్మాయిలు ముందుకురాలేని, ఈపరిస్థితులలో అర్చకత్వం వైపుకు బ్రాహ్మణ యువత ఆసక్తి చూపడం లేదన్నారు. దేవాదాయశాఖ కూడా అర్చకులుగా, హిందువై ఉంటే చాలు, అర్చకత్వానికి, వేదం నేర్చుకుని, ఆగమం పూర్తి చేసి సర్టిఫికేట్ తెచ్చుకుని,అధికారిక ప్రయోజనం పొందవచ్చన్నారు. మీరైనా వేదం నేర్చుకుని అర్చకత్వం చేసుకోండి. అర్చకులకు వచ్చిన ఇబ్బంది లేదన్నారు. డిడిఎస్ స్కీమ్ క్రింద, దూపదీప నైవేద్య పథకం ప్రయోజనం పొందుతున్న అర్చకుల్లో, బ్రాహ్మణుల కంటే ఇతర కులాల అర్చకులే ఎక్కువ ఉన్నారనె విషయం తెలుసుకోవాలని అన్నారు. ఉద్దేశ్య పూర్వకంగా బ్రాంహ్మణులపై మందకృష్ణ చేసే ఆరోపణలు అవాస్త వాలన్నారు. దేశం స్వాతంత్ర్య ఉద్యమం లో,మత ప్రాదిపతికన, దేశం విడిపోయిందని, దీనికి బ్రాహ్మణులకు ఏసంబంధం లేదని తెలుసుకోమన్నారు. కులాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని, బేషరత్తుగా బ్రాంహ్మణ సమాజానికి, హిందువులకు క్షమాపణ చెప్పాలన్నారు. ఇదే సమావేశంలో పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తు, మందకృష్ణ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 50శాతం మంది బ్రాంహ్మణేతర అర్చకులున్నారని అన్నారు. అర్చకత్వం చేసేవారికి, భక్తి ప్రధానం కాని, కులం కాదన్నారు. ఈసమావేశంలో తమిరిశ రఘు,అర్చక సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు నారాయణం వేణుగోపాల్, మేడూరి శ్రీనివాసమూర్తి, వైఖానస సేవాసంఘం ప్రధానకార్యదర్శి వి. మాధవ్ కుమార్, పెనుమూడి వెంకట సుబ్బారావు, జంధ్యాల గురునాధ ప్రసాద్,లక్కరాజు లక్షణరావు, వెంకటేశ్వరరావు,రవిచంద్ర, నందివెలుగుశివ, బృందావనం వెంకట రమణ దీక్షితులు, ఆర్ వి. కిరణ్,తమిరిశహరి, హిందూపరిషత్ జిల్లా కన్వీనర్ యేళ్ళ కామేశ్వర్రావు, కల్యాణ్ కుమార్ తదితర సంఘీయులు పాల్గొన్నారు.

## మహా గురుకు సందర్శించిన వైసీపీ విద్యార్థి విభాగ అధ్యక్షుడు భూమిరెడ్డి



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** వైఎస్సార్ కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లి గ్రామంలోని మహా గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు రోజులుగా విద్యార్థులకు కనీస వసతులు కూడా అందకపోవడం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించకపోవడం వంటి సమస్యలను మీడియా ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో మైదుకూరు నియోజకవర్గ వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు భూమిరెడ్డి బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు మండల ఉపాధ్యక్షుడు ఎత్తపు సుబ్బారెడ్డి, యూత్ లీడర్ పసుపులేటి వెంకటేష్, బీసీ అధ్యక్షుడు సుబ్బరాజ బండి సోమిరెడ్డి, పల్లె పంచాయతీ సెక్రటరీ ఎల్లటూరి శివారెడ్డి భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రభాస్ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సందర్శన అనంతరం వారు మాట్లాడుతూ అక్కడి పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు తక్షణమే కనీస వసతులు కల్పించి మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మహా గురుకులం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అవసరమైతే జిల్లా అధ్యక్షుడు స్వయంగా వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతారని తెలిపారు.

## లోకేష్ చొరవతో పెదవడ్లపూడిలో అభివృద్ధికి ఊపునిచ్చిన డొంక రోడ్లు



- రూ.93.90 లక్షలతో మూడు కీలక రోడ్లకు శంకుస్థాపన

**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్):**మంత్రి నారా లోకేష్ చొరవతో పెదవడ్లపూడి గ్రామ అభివృద్ధి పనులకు మరో ముందడుగు పడింది. గ్రామంలోని పలు డొంక రోడ్ల నిర్మాణానికి రూ. 93.90 లక్షల నిధులతో శంకుస్థాపన కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ గురువారం ప్రారంభించారు.

గ్రామంలోని ప్రధాన ప్రాంతాలను కలుపుతూ మూడు కీలక డొంక రోడ్ల పనులు ప్రారంభమయ్యాయి. గద్దెరు బీడు డొంక రోడ్డుకు రూ. 36.60 లక్షలు, నంబూరు లాకులు డొంక రోడ్డుకు రూ. 33.30 లక్షలు, మొండి గేట్ డొంక రోడ్డుకు రూ. 24 లక్షలు వ్యయం చేయనున్నారు.

ఈ సందర్భంగా మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ కిరణ్ చంద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించేందుకు ఈ రోడ్లు ఉపయోగపడతాయని చెప్పారు.

గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు రోడ్ల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసీ ఏఈ ప్రసన్న లక్ష్మీ, క్లస్టర్ ఇంచార్జ్ మాదల రమేష్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు యేళ్ళ శివరామయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బొల్లు రామ్మోహన్‌కు కందుకూరి వీరేశలింగం స్మారక జాతీయ పురస్కారం



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రముఖ రచయిత ఉపాధ్యాయులు పోరుమామిళ్ల వాసి బొల్లు రామ్మోహన్ కు కందుకూరి వీరేశలింగం స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారం ను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ జాతీయ తెలుగు సారస్వత పరిషత్ తెలుగు భాష చైతన్య సమితి సర్వేజనా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సంఘసంస్కర్త శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలు రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆచార్య పద్మశ్రీ కొలక నూరి ఇనాక్ వెంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సర్ జాతీయ తెలుగు పరిషత్ అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ బి జనార్దన్ రెడ్డి మాజీ ఐఏఎస్ పురాణం విజయదుర్గ ప్రముఖ దూరదర్శన్ యాంకర్ తుమ్మలపల్లి రామ సత్యనారాయణ ప్రముఖ సినీ దర్శకులు చేతుల మీదుగా కందుకూరి వీరేశలింగం స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారమును అందజేశారు పురస్కారం లభించడంతో బొల్లు రామ్మోహన్ బ్రహ్మంగారిమఠం మండల బలిజ సంగంవారు అభినందించారు .

## దేశ చరిత్రలో తొలిసారి డిజిటల్ స్వీయ జన గణన : ప్రభుత్వ చీఫ్‌విప్ జీవి



**వినుకొండ(జర్నలిస్ట్ ఫైల్):** భారతదేశ చరిత్రలో తొలిసారిగా ప్రవేశపెట్టిన డిజిటల్ 'స్వీయ గణన' ప్రక్రియను వినుకొండలోని తన కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు గారు గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2026 జనాభా గణనలో భాగంగా ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు ప్రజలు తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డుల ద్వారా వెబ్ పోర్టల్‌లో లాగిన్ అయ్యి, కుటుంబ సభ్యుల విద్య, ఉద్యోగ, వసతుల వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని ఆయన సూచించారు. డిజిటల్ విధానం వల్ల డేటా సేకరణ వేగవంతం కావడమే కాకుండా, కాగిత రహిత ప్రక్రియ ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఖచ్చితమైన గణాంకాల ద్వారా భవిష్యత్తులో అర్హులైన వారికి సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అందించడానికి ఈ డేటా ఎంతో కీలకం కానుందని వెల్లడించారు. వినుకొండ నియోజకవర్గ ప్రజలు ఈ 15 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవాలని, ఈ ప్రక్రియలో అధికారులకు మరియు సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వీయ గణన షెడ్యూలు విడుదల

**ఉమ్మడిగుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్):** జనాభా గణనలో భాగంగా ప్రజలకు స్వీయ గణన సదుపాయం కల్పించడం జరిగిందని జిల్లా ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. స్వీయ గణనపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ పదిహేను రోజుల పాటు చేపట్టనున్న కార్యక్రమాల వివరాలు వెల్లడించారు

స్వీయ గణన సదుపాయంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యమై వాస్తవ వివరాలు పొందుపరచుటకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ గణన అందుబాటులో ఉంటుందన్నారు. స్వీయ గణన ద్వారా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ధృవీకరిస్తారని స్పష్టం చేశారు.

ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునేందుకు వీలుగా ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు 15 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

షెడ్యూల్ నిర్ణయించుకుని ఆ మేరకు జన గణనకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.

16వ తేదీన మంత్రులు, ఎమ్మెల్యేలు, పంచాయతీ రాజ్ ప్రతినిధులు,
17వ తేదీన సచివాలయ సిబ్బంది, జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఇతర శాఖాధిపతుల కార్యాలయ సిబ్బంది,
18వ తేదీన ప్రముఖ వ్యక్తులు,
క్రీడాకారులు, కళాకారుల వంటి వ్యక్తులు,
19వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులు,
20వ తేదీన ఉపాధి హామీ పథకం కూలీలు,
21వ తేదీన అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు,
22న కళాశాలలు, విశ్వవిద్యాలయ విద్యార్థులు
23న అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎం లు నమోదు
24న గిరిజన ప్రాంతాలు, వారపు సంతల వద్ద
25న పట్టణ ప్రాంతాల్లోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వృద్ధాశ్రమాలలో స్వీయ గణన
26వ తేదీన ప్రజల్లో అవగాహన కోసం జిల్లా కేంద్రంలో 'సెన్సస్ 5 కె రన్' నిర్వహణ
27న పరిశ్రమలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల సిబ్బంది
28న డ్వాక్రా సంఘాలకు రెండవ విడతగా స్వీయ నమోదు
29న పోలీస్ సిబ్బందికి స్వీయ నమోదు

ముగింపు రోజైన 30వ తేదీన ఉపాధి హామీ కూలీలకు రెండవ విడతగా ఈ స్వీయ గణన చేయాలని, ఈ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. స్వీయ గణన ద్వారా వాస్తవ జనాభా గణన వస్తుందని, మే ఒకటో తేదీ నుండి మే నెలాఖరు వరకు జరిగే గణన వేగవంతంగా జరుగుతుందని అన్నారు. స్వీయ గణన ద్వారా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ధృవీకరిస్టారని స్పష్టం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి జన గణన వాస్తవికంగా, వేగంగా జరుగుటకు అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. వలస వెళ్లిన వ్యక్తులు తమ శాశ్వత చిరునామా వద్దగాని ప్రస్తుతం ఉన్న చిరునామ వద్దగాని జన గణన చేసుకోవచ్చని సూచించారు. జన గణన వల్ల పట్ల ఎటువంటి అపోహలు అవసరం లేదని చెప్పారు పీరియాడికల్ గా జరిగే ఒక కార్యక్రమాన్ని తద్వారా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటాకు ఉపయోగపడుతుందని చెప్పారు జన గణ నాలో ఓటీపీ కేవలం లాగిన్ కొరకు మాత్రమే అడగడం జరుగుతుందని బ్యాంకు గాని ఇతర సంబంధిత వివరాలు ఇందులో అడగడం జరగదని దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ప్రసార మాధ్యమాల ద్వారా ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలనీ కోరారు. శాఖాధిపతులు తమ పరిధిలోని సిబ్బంది అందరూ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం స్వీయ గణన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలనీ సూచించినట్లు చెప్పారు.

ఈ స్వీయ గణన ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమని, ఎటువంటి నిర్బంధం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. దేశాభివృద్ధిలో కీలకమైన ఈ జాతీయ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ భాగస్వాములు కావాలని, డిజిటల్ పద్ధతిలో తమ వివరాలను నమోదు చేసుకుని జనగణనను విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి అన్నారు.

ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# 'పొగర్తి నాగేశ్వరరావు'కు ప్రతిష్టాత్మక "నార్ల" పురస్కారం




○ తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా గుంటూరులో ఘన సన్మానం

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్):** తెలుగు పత్రికారంగం, సాహిత్యరంగానికి మార్గదర్శకులైన మహనీయుడు నార్ల వెంకటేశ్వరరావు పేరుతో ప్రదానం చేసే ప్రతిష్టాత్మక పురస్కారం ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, రచయిత, దర్శకులు పొగర్తి నాగేశ్వరరావుకు అందజేశారు. గుంటూరులోని అన్నమయ్య కళావేదిక పై నిర్వహించిన తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ నాటక అకాడమీ చైర్మన్ కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ , 'వేదిక' అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు, ఇతర ప్రముఖులు పాల్గొని, నాగేశ్వరరావును సన్మానించి పురస్కారాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పొగర్తి నాగేశ్వరరావు పత్రికారంగం, సాహిత్యరంగం, నాటకరంగాల్లో చేసిన విశిష్ట సేవలను కొనియాడారు.
ఈ పురస్కారం అందుకోవడం పట్ల పొగర్తి నాగేశ్వరరావు ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను, ప్రేరణను అందించిందని తెలిపారు. అలాగే ఈ అవకాశాన్ని కల్పించిన 'ఆరాధన ఆర్ట్స్ అకాడమీ' వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కమిషనర్‌ను కలిసిన టీఎన్‌యూఎస్ నేతలు



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** విద్యారంగంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్‌యూఎస్) నాయకులు విద్యాభవన్‌లో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గతంలో వివాదానికి దారితీసిన ఆప్షన్ హాలిడే అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరారు.
1981లో జారీ చేసిన జీఓ నెం. 1205 ప్రకారం ఆప్షన్ హాలిడే వ్యక్తిగతంగా కాకుండా పాఠశాల మొత్తానికి వర్తిస్తుందని, అయితే ఇటీవల మౌఖిక ఆదేశాల ద్వారా వ్యక్తిగతంగా అమలు చేయడం వల్ల ఉపాధ్యాయుల మధ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. గత 44 సంవత్సరాలుగా అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించాలని సూచించారు.
వర్క్‌బుక్స్‌లో వర్క్‌షీట్ల సంఖ్యను తగ్గించాలని, అసెస్మెంట్ బుక్లెట్ విధానాన్ని రద్దు చేసి పాత విధానంలోనే ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాలు అందించాలని కోరారు. వేసవికాలంలో తరగతులు నిర్వహించవద్దని, రాబోయే విద్యా సంవత్సరంలో రిటైర్ కానున్న ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలను రేషనలైజేషన్ నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు.
హైస్కూళ్లలో విద్యార్థి–ఉపాధ్యాయ నిష్పత్తిని 1:40గా అమలు చేయాలని, డీఎస్సీ–2026లో ప్రతి జిల్లాలో పీఈటీ, పీడీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. క్లస్టర్ మీటింగ్‌ల సమయంలో సిఎల్‌కు అనుమతి ఇవ్వాలని, పాఠశాల పని దినాలు 220 పూర్తైనప్పుడు అదనపు పని దినాలు అవసరం లేదని తెలిపారు. ఎంఈవోల బదిలీలు చేపట్టాలని కూడా అభ్యర్థించారు.
ఈ అంశాలపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చెరుకూరు పూర్ణచంద్రరావు, రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ రెహమాన్, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి యనమల ఆంజనేయులు, మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి మాండ్ల శ్రీనివాసులు, ఉడతల బాల గురువులు పాల్గొన్నారు.

# 23న రాష్ట్ర పండుగగా భగీరథ జయంతి



○ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** ఈ నెల 23న మహర్షి భగీరథుని జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఆరోజు రాష్ట్ర వ్యాప్తంగా భగీరథుని జయంతి అధికారికంగా నిర్వహించేలా కూటమి ప్రభుత్వం జీవో జారీచేసిందన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సగర కులస్తుల ఆరాధ్య దైవం మహర్షి భగీరథుడన్నారు. ఒంటికాలిపై నిల్చొని, భారీ తపస్సు చేసి, గంగను దివి నుంచి భువి తీసుకొచ్చిన మహనీయుడన్నారు. తన పట్టుదలతో, కఠోర తపస్సుతో భగీరథుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేశారన్నారు. భగీరథుని త్యాగం, పట్టుదల నేటి తరానికి తెలియజేయాలన్న సంకల్పంతో ఆ మహనీయుని జయంతిని ఈ నెల 23న రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించనున్నామన్నారు. కర్నూలులో భగీరథుని రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం చేపట్టనున్నామన్నారు. గతేడాది విశాఖలోని గాజువాకలో అంగరంగ వైభవంగా భగీరథుని రాష్ట్ర స్థాయి జయంతిని నిర్వహించినట్లు మంత్రి సవిత గుర్తు చేశారు.

# వేగా జ్యువెలర్‌ను ప్రారంభించిన బాలకృష్ణ



**ఉమ్మడిగుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు లక్ష్మీపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేగా జ్యువెల్లర్స్ షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా గుంటూరు విచ్చేసిన పద్మవిభూషణ్, నటసింహ నందమూరి బాలకృష్ణ కి గుంటూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో హెలిపాడ్ వద్ద ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం నందమూరి బాలకృష్ణ, వేగా జ్యువెల్లర్స్ అధినేతలతో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నందమూరి బాలకృష్ణ వేగా జ్యువెల్లర్స్ షోరూమ్ ని ప్రారంభించారు.

# అభివృద్ధి పనుల్లో అలసత్వం వద్దు : మంత్రి అచ్చెన్నాయుడు

○ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
○ ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలే లక్ష్యం
○ అధికారులను ఆదేశించిన మంత్రి



**నిమ్మాడ(జర్నలిస్ట్ ఫైల్) :** నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను కఠినంగా హెచ్చరించారు. నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్, రహదారులు, ఎన్ఆర్ఈజీఎస్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన డీఈలు, ఏఈలు మరియు ఇతర అధికారులతో ఆయన నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి సమగ్రంగా సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామానికి రహదారులు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సాగునీటి అందుబాటుపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించే పనులను వేగవంతం చేసి, నీటి సరఫరా సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. నీటి భద్రత సాధిస్తే ఇతర రంగాల్లో అభివృద్ధి సులభమవుతుందని అన్నారు, విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. జలమే సంపద" అన్న దృక్పథంతో కాలువలు, చెరువులు, చెక్‌డ్యామ్‌లను పునరుద్ధరించి నీటి నిల్వలను పెంచే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అనుమతులు అవసరమైన ప్రతిపాదనలు ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూరే పనుల్లో అధికారులు చురుకుగా వ్యవహరించాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రహదారి అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా స్పందించిన మంత్రి, పాకివలస నుంచి కొత్తపల్లి వరకు జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రహదారులు గ్రామీణ అభివృద్ధికి కీలకమని, ప్రజల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంలో అవి ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. తాగునీటి సమస్యల పరిష్కారంపై కూడా మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందించాలనే ప్రభుత్వ హామీని నెరవేర్చడంలో ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో గ్రామాల్లో వాటర్ ట్యాంకుల నిర్మాణాన్ని వేగవంతం చేసి, కొళాయిల ద్వారా ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ వనరులను వినియోగించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు ఎస్ ఈ , డీఈ, ఎఈ తదితరులు పాల్గొన్నారు,

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం : ఎస్పీ వకుల్ జిందాల్

○ వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 'సంకల్పం' కార్యక్రమం



**ఉమ్మడిగుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్):** యువతను డ్రగ్స్ బారి నుండి రక్షించి, మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించడమే మనందరి ప్రధాన కర్తవ్యమని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గురువారం 'సంకల్పం' పేరుతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా "మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం", "బీ స్మార్ట్ – – డోంట్ స్టార్ట్" అనే నినాదాలతో విద్యార్థులకు పిలుపునిచ్చారు.
ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్ వినియోగం ఒక ప్రధాన సామాజిక సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. 'దేశ ప్రగతికి చోదక శక్తులుగా ఉండాల్సిన విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. సరదాగా మొదలయ్యే ఈ అలవాటు, చివరకు బానిసలుగా మారుస్తుంది' అని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా లేదా విక్రయాలకు సంబంధించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, డ్రగ్స్ రహిత గుంటూరు నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఏఆర్ ఏఎస్పీ ఏ.హనుమంతు మాట్లాడుతూ.. గంజాయి, గుట్కా, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలు ప్రాణాలను బలితీసుకుంటాయని హెచ్చరించారు. మత్తుకు బానిసైన వారు డబ్బు కోసం దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, హత్యలు వంటి దారుణాలకు ఒడిగడుతున్నారని పేర్కొన్నారు.

**ఆలోచింపజేసిన రఘు కుంచె వీడియో**

మత్తుకు బానిసైన ఒక యువకుడు తన జీవితాన్ని ఎలా నాశనం చేసుకున్నాడనే ఇతివృత్తంతో ప్రముఖ సంగీత దర్శకుడు రఘు కుంచె రూపొందించిన డాక్యుమెంటరీ వీడియోను విద్యార్థులకు ప్రదర్శించారు. ఈ వీడియో అందరినీ ఆలోచింపజేసింది.
విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు మాట్లాడుతూ వర్సిటీ ప్రాంగణాన్ని డ్రగ్స్ రహిత జోన్‌గా ఉంచేందుకు యాజమాన్యం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమం చివరలో విద్యార్థులందరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అతిథులను వర్సిటీ యాజమాన్యం ఘనంగా సన్మానించింది.
కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ ఏ.హనుమంతు, వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, డీన్లు, తెనాలి సబ్ డివిజన్ పరిధిలోని డీఎస్పీలు, సీఐలు, ఇతర పోలీస్ అధికారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫైనాన్స్ శాఖ జాయింట్ సెక్రటరీతో ఏపీ ఎన్జీజీవో నేతల భేటీ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** వెలగపూడి సచివాలయంలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రటరీ గౌతమ్ అల్లాడిని ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీజేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ కలిసి ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ సిబ్బందికి సంబంధించిన పలు సమస్యలను ప్రస్తావించారు. జనవరి 2026లో చెల్లించిన డీఏ, డీఆర్ బకాయిలలో సాంకేతిక కారణాల వల్ల ఇంకా చెల్లింపులు పొందని ఉద్యోగులు, సీపీఎస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పెన్షనర్ల అంశాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఫైనాన్స్ శాఖ అధికారులు, చెల్లింపులు అందని పెన్షనర్లకు డీఆర్ ఏరియర్స్‌ను ఈ నెలలోనే చెల్లిస్తామని తెలిపారు. అలాగే ఉద్యోగుల ముఖ్యంగా సీపీఎస్ సిబ్బందికి సంబంధించిన డీఏ బకాయిలను మే నెలలోగా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సాంకేతిక సమస్యలతో బిల్లులు నమోదు కాకపోయిన వారికి మళ్లీ బిల్లులు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.
నిధి పోర్టల్‌లో నమోదు చేసుకున్నప్పటికీ జీతాలు అందని ఎంటీఎస్, మినిమమ్ టైమ్ స్కేల్ ఉపాధ్యాయుల సమస్యను కూడా ప్రతినిధులు ప్రస్తావించారు. గత నెల నుంచి పెండింగ్‌లో ఉన్న వారి జీతాలను ఈ నెలలోనే బిల్లులు రూపొందించి చెల్లింపులు పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.
పెన్షనర్ల ఎర్న్ లీవ్ ఎన్కాష్మెంట్ బకాయిల విషయమై ఇప్పటికే 7 వేల కోట్లకు పైగా చెల్లింపులు జరిగినప్పటికీ, కొంతమంది వద్ద ఇంకా బకాయిలు ఉన్నాయని, ఆర్థిక పరిస్థితిని బట్టి వాటిని విడతల వారీగా చెల్లిస్తామని తెలిపారు.
కాంట్రాక్ట్ ఉద్యోగులకు నిధి పోర్టల్ నమోదు కారణంగా ఎదురవుతున్న జీతాల సమస్యలను కూడా అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.
ఈ సమావేశంలో ఏపీ ఎన్జీజీవో స్టేట్ సెక్రటరీ ఎల్. రజనీష్ బాబు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, కాపిటల్ సిటీ యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సి. హెచ్. శ్రీధర్, ఎ.పి.ఎస్. నాయుడు పాల్గొన్నారు.

# రిటైర్డ్ బకాయిల చెల్లింపుపై ఆర్థికమంత్రికి ఏపీ జేఏసీ అమరావతి కృతజ్ఞతలు

○ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై వినతి



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపుకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టినందుకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు వెల్లడించిన వివరాల ప్రకారం, రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లింపుల్లో ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో మంత్రిని కలిసి రాష్ట్ర నాయకత్వం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది.
రిటైర్ అయిన ఉద్యోగులకు సంవత్సరాల తరబడి బకాయిలు అందకుండానే మరణించే ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, మరణించిన వారి కుటుంబాలకు చెల్లించాల్సిన సెటిల్మెంట్లు కూడా ఆలస్యమవుతున్నాయని జేఏసీ పలు మార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ అంశంపై మంత్రివర్గ ఉపసంఘం, ఆర్థిక శాఖ అధికారులు, చీఫ్ సెక్రటరీతో అనేకసార్లు చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయడంలో ఆర్థిక మంత్రి కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర్ రావు, అసోసియేట్ చైర్మన్ టీ.వీ.ఫణి పేర్రాజు, కోశాధికారి తిమ్మ సత్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా పెన్షనర్లు, రెగ్యులర్ ఉద్యోగుల పెండింగ్ ప్రయోజనాల విడుదలకు ప్రభుత్వంతో సమన్వయం చేస్తామని రాష్ట్ర నాయకత్వం స్పష్టం చేసింది.

**ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం కోరుతూ వినతి**

రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సీనియారిటీ ప్రాతిపదికన జీతాలు చెల్లించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని కోరుతూ స్టేట్ గవర్నమెంట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఆర్థిక మంత్రికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర అధ్యక్షుడు గంటా సంపత్ పాల్గొన్నారు. ఈ అంశంపై మంత్రివర్గ ఉపసంఘం త్వరలో చర్చించి, అవసరమైతే ఉద్యోగ సంఘాల సూచనలు స్వీకరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.
ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని సంఘం విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం కొన్ని శాఖల్లో 60 సంవత్సరాలకే రిటైర్ చేయడంతో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ



**ఉమ్మడిగుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు మంగళగిరి సి.కె.కన్వెన్షన్ హాల్ లో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ సి.ఎం సాయికాంత్ వర్మ , జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, ఏ ఎస్పీ ఏ.టి.వి రవి కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, డీటీసీ సీతారామిరెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, మంగళగిరి తహసీల్దార్ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం ఖాయం



○ కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ

**ఢిల్లీ:** పార్లమెంట్‌లో చర్చకు వచ్చిన మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లుపై దేశవ్యాప్తంగా మహిళల్లో భారీ ఉత్కంఠ నెలకొన్నట్లు కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. ఈ బిల్లుపై జరుగుతున్న చర్చలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలు టీవీల ముందు ఆసక్తిగా కూర్చోవడం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మహిళలకు రాజకీయాల్లో, ముఖ్యంగా నిర్ణయాధికారంలో సముచిత స్థానం కల్పించడం దేశ సమగ్రాభివృద్ధికి కీలకమని ఆయన తెలిపారు. మహిళలు పాలనలో భాగస్వామ్యం అయితే సామాజిక, ఆర్థిక రంగాల్లో సానుకూల మార్పులు వేగంగా చోటుచేసుకుంటాయని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో మహిళలకు ఇచ్చిన రిజర్వేషన్ల ఫలితాలు దేశవ్యాప్తంగా కనిపిస్తున్నాయని, అదే విధంగా శాసనసభలు, పార్లమెంట్ స్థాయిలో కూడా ఈ మార్పు అవసరమని చెప్పారు. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేసిన ఆయన, ఇది భారత రాజకీయ చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ బిల్లుతో మహిళల రాజకీయ ప్రతినిధిత్వం గణనీయంగా పెరిగి, ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనపెట్టి బిల్లుకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారతకు దోహదపడే ఈ చట్టానికి సమిష్టి సహకారం అవసరమని, దేశ ప్రయోజనాల దృష్ట్యా అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని సూచించారు.

# గ్రంథాలయ ఉద్యోగులు, పెన్షనర్ల జీతాల సమస్యపై త్వరలో కార్యాచరణ




○ ఎన్జీవో హోంలో 18న సమావేశం

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** జిల్లా గ్రంథాలయ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, పెన్షనర్లకు గత కొన్ని నెలలుగా జీతాలు, పెన్షన్లు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు డా. కల్లేపల్లి మధుసూదన రాజు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి సంఘం కన్వీనర్ కోన దేవదాస్‌తో కలిసి ఏపీ ఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు, ఏపీ జేఏసీ చైర్మన్ ఏ. విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రమణను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు. బడ్జెట్ కోతల కారణంగా జీతాలు నిలిపివేయడం బాధాకరమని విద్యాసాగర్ అభిప్రాయపడ్డారని పేర్కొన్నారు. ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 18న శనివారం ఉదయం 10 గంటలకు విజయవాడ గాంధీనగర్‌లోని ఎన్జీవో హోంలో గ్రంథాలయ ఉద్యోగులు, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఆ కార్యాచరణను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ అంశంపై స్పందించిన విద్యాసాగర్‌కు ఉద్యోగులు, పెన్షనర్ల తరఫున కృతజ్ఞతలు తెలియజేసినట్లు డా. మధుసూదన రాజు, కోన దేవదాస్ పేర్కొన్నారు.

# గుంటూరు సమస్యలపై కలెక్టర్‌కు బీజేపీ నేతల వినతి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సాయి కాంత్ వర్మను గుంటూరు జిల్లా బీజేపీ అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నగరానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.
ప్రత్యేకంగా గుంటూరు నగరంలోని కీలక సమస్యలపై దృష్టి సారించిన నాయకులు, శంకర్ విలాస్ ఆర్వోబీ సమస్యను ప్రస్తావించారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని నగరంలో మంచినీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.
వాటర్ హెడ్ ట్యాంకులను సమయానికి శుభ్రపరిచి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికార యంత్రాంగం చురుకుగా వ్యవహరించాలని ఈ సందర్భంగా సూచించారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467